తెలంగాణ
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | మంగళవారం-03- జూన్ - 2025 | సంపుటి : 3 | సంచిక : 8 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in





# జరిగిన తప్పుల్ని సరిదిద్దుతాం

## రాష్ట్రాన్ని గాడిలో పెట్టాల్సిన బాధ్యత మాపై ఉంది

### ఇది నల్లేరుపై నడక కాదు
### ప్రజల ఆకాంక్షలే మా ప్రభుత్వ అజెండా
### పునర్ నిర్మాణ దిశగా ముందుకు కదిలాం
### తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్
### పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ జెండాను ఎగరేసిన ముఖ్యమంత్రి

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

డిసెంబర్ 7, 2023న మేం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుంచి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రయత్నం మొదలు పెట్టాం. మేం బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైంది. వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. జరిగిన తప్పిదాలను సరిదిద్ది రాష్ట్రాన్ని గాడిన పెట్టాల్సిన బాధ్యత మాపై ఉంది. ఇది నల్లేరుపై నడక కాదని మాకు తెలుసు. అయినా ప్రజల ఆకాంక్షలనే ప్రజా ప్రభుత్వ ఎజెండాగా తెలంగాణ పునర్నిర్మాణం దిశగా ప్రయత్నిస్తూ ముందుకు కదిలాం... అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్రావతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్‌లో సీఎం జాతీయ జెండాను ఎగరేశారు. అనంతరం రాష్ట్ర ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం.. విద్యార్థులుయువకులు, ఉద్యోగులుమహిళలు, మేధావులు, కవులుకళాకారులు, సకలజనులు ఉద్యమించి ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకున్న రోజు... ఇది మనందరం గర్వించదగిన రోజు. ఈ సందర్భంగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. రాష్ట్ర ప్రజల కలను నిజం చేసిన సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలుపుకుంటూ తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పిస్తున్నానని చెప్పారు. స్వేచ్ఛ,సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం దశాబ్దాలుగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నం. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అందుకే పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు. కట్టుబానిసత్వాన్ని, వెట్టిచాకిరీని తెలంగాణ సమాజం సహించదు. అందుకే ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆలోచనలే మా ఆచరణగా ముందుకు వెళుతున్నాం. గత పదేళ్లలో నిర్వీర్యమైన వ్యవస్థలను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతున్నాం. నిర్లక్ష్యానికి గురైన యూనివర్సిటీలకు వీసీలను నియమించాం. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేసి పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నాం. విద్యా కమిషన్, వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేసుకున్నాం. సమాచార కమిషనర్లను, లోకాయుక్త, హెచ్ ఆర్‌సీ సభ్యులను నియమించుకుని, వ్యవస్థలు స్వతంత్రంగా పనిచేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

మిగతా 2లో..

## పేదల సంక్షేమం, ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పన లక్ష్యంగా ప్రజా పాలన

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- 9 వేల 326 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- మా పాప - మా ఇంటి మణీ దీపం కార్య క్రమంపై జిల్లా కలెక్టర్ కు అభినందన
- రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గోన్న డిప్యూటీ సీఎం

6లో..



## డల్లాస్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

- బీఆర్ఎస్ రజతోత్సవ సంబరాలు.. సూపర్ హిట్
- పెప్పర్ ఎరినా సభా ప్రాంగణంలో ఏడు వేల మంది ఉంటే..
- బయట మరో ఐదు వేల మంది ఎన్నారైలు
- ప్రతిఒక్కరి మనసు గెలుచుకున్న కేటీఆర్ ప్రసంగం
- తెలంగాణ విజయగాథను ఆవిష్కరించిన తీరుకు ఫిదా అయిన ఎన్నారైలు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

అగ్రరాజ్యం అమెరికాలోని డల్లాస్ లో బీఆర్ఎస్ నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సభ, పార్టీ రజతోత్స సంబురం సూపర్ డూపర్ హిట్ అయింది. విదేశాల్లో ఇంతటి భారీ బహిరంగ సభ ద్వారా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సరికొత్త చరిత్రను సృష్టించారు. అమెరికా గడ్డపై భారత్ లోని ఓ రాజకీయ పార్టీ ఇంత పెద్దఎత్తున సభ నిర్వహించడం ప్రతిఒక్కరి దృష్టిని విశేషంగా ఆకర్షించింది. ప్రాంతాలతో సంబంధం లేకుండా వేలాదిగా ఎన్నారైలు కేటీఆర్ ప్రసంగం వినడానికి ఉత్సాహంగా తరలివచ్చారు. సభ నిర్వహించిన డాక్టర్ పెప్పర్ ఏరినా ప్రాంగణం కెపాసిటీ 7 వేలు అయితే దాన్ని మించి సభకు ఎన్నారైలు తరలివచ్చారు. అమెరికాలో సభలు నిర్వహించే ప్రాంగణాల్లోకి నిర్ణీత సంఖ్యను దాటి జనం వస్తే ఫైర్ కోడ్ యాక్టివేట్ అవుతుంది. ఇవాళ్టి బీఆర్ఎస్ సభకు కూడా కిక్కిరిసి జనం రావడంతో ఫైర్ కోడ్ యాక్టీవేట్ అయి డోర్లు మూసుకున్నాయి. దీంతో మరో ఐదు వేల మందికి పైగా ఎన్నారైలు సభా ప్రాంగణం బయటే ఉండిపోయారు.

మిగతా 2లో..



## కాళ్ళు మొక్కిన కనికరించని ఎమ్మెల్యే..?

8లో..

# రెవెన్యూ వ్యవస్థలో మరో ముందడుగు

- ప్రజల వద్దకే రెవెన్యూ అధికారులు
- జూన్ 3 నుంచి 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు
- మానవీయ కోణంలో భూసమస్యలను పరిష్కరించాలి
- రెవెన్యూ అధికారులకు మంత్రి పొంగులేటి హితవు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం తమ స్వార్థం కోసం రెవెన్యూ వ్యవస్థను దుర్వినియోగపరచిన విధానాన్ని జరిగిన తప్పులను సరిచేసి మొత్తం వ్యవస్థను ప్రక్షాళన చేసి భూ పరిపాలనను ప్రజల వద్దకే తీసుకువెళ్తున్నామని రెవెన్యూ. హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రెవెన్యూ సదస్సుల పై సోమవారం నాడు మంత్రి గారు అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ప్రజలు కోరిన విధంగా రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా ఏప్రిల్ 14వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల



మీదుగా ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టాన్ని అమలులోకి తీసుకురావడం జరిగింది. మొదటి దశలో 17వ తేదీ నుంచి నాలుగు జిల్లాల్లోని నాలుగు మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేసి రెవెన్యూ సదస్సులను నిర్వహించాం.

మిగతా 2లో..



## తెలంగాణకు శనిగా మారిన కాంగ్రెస్, బీఆర్ఎస్

- తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో కిషన్ రెడ్డి వ్యాఖ్యలు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ తెలంగాణ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశాయి
- కేసీఆర్ నీటి ప్రాజెక్టుల పేరుతో మోసం చేశారన్న ఆరోపణ
- రేవంత్ రెడ్డి – సోనియా గాంధీపై పూర్వపు వ్యాఖ్యలను గుర్తు చేసిన కిషన్ రెడ్డి
- బీజేపీకి మాత్రమే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని స్పష్టం
- తెలంగాణ ఉద్యమంలో బీజేపీ పాత్రపై ఈటల రాజేందర్ వ్యాఖ్యలు

2లో..

## పాలనలో లోపాలను కవులు ఎత్తిచూపాలి

- తెలంగాణ గడ్డలోనే ధిక్కారం ఉంటది.. అంతే స్థాయిలో ప్రేమ ఉంటది
- యువ కవుల రచనలతో తెలంగాణ సాహిత్యం వందల ఏళ్లు నిలిచి ఉంటుంది
- యువ కెరటాలు కవి సమ్మేళనంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

కవులు, సాహితీవేత్తలు పాలనలో లోపాలను ఎత్తిచూపాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ గడ్డలోనే ధిక్కారం ఉంటుందని.. అదే స్థాయిలో ప్రేమ కూడా ఉంటుందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆబిడ్స్ లోని తెలంగాణ సారస్వత పరిషత్ లో సోమవారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన యువ కెరటాలు కవి సమ్మేళనంలో ఆమె పాల్గొని మాట్లాడారు. చిన్న పిల్లలు బతుకమ్మ పాటలు నేర్చుకుంటేనే తెలంగాణ సాంస్కృతిక వారసత్వం, వైభవం, విశిష్టత వందల ఏళ్లు నిలిచి ఉంటుందని తెలంగాణ జాగృతి పని చేసిందని గుర్తు చేశారు. యువ కవుల రచనలతో తెలంగాణ సాహిత్యం వందల ఏళ్లు వర్ధిల్లుతుందని

మిగతా 3లో..



తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# జరిగిన తప్పుల్ని సరిదిద్దుతాం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ సమాజానికి పునాది మహిళలే. అందుకే కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే ఉక్కు సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతోందని సీఎం చెప్పారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీని ఆవిష్కరించుకున్నాం. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తొలి ఏడాదిలోనే రూ.21వేల కోట్లు సున్నా వడ్డీ రుణాలను పంపిణీ చేశాం. పాఠశాలల్లో మౌళిక సదుపాయాలను కల్పించే పనులను అమ్మ ఆదర్శ కమిటీలకు అప్పగించామని గుర్తు చేశారు. దేశంలో అదానీ, అంబానీలతో పోటీ పడేలామహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాం. పెట్రోల్ బంకులు, పాఠశాలల నిర్వహణ, యూనిఫాంల కుట్టుపనితో పాటు మహిళా శక్తి క్యాంటీన్లను నిర్వహించేలా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. తాము తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించేందుకు అంతర్జాతీయ మార్కెట్ లో మహిళా సంఘాలు పోటీ పడేలా హైటెక్ సిటీ పక్కన శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్లను ఏర్పాటు చేశామని వివరించారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాదు, ఆ బస్సులకు వారిని యజమానులుగా మార్చే కార్యక్రమాలను చేపట్టాం. మహిళా సంఘాల ద్వారా 600 బస్సలు కొనుగోలు చేయించి.. ఆర్టీసీకి అద్దెకు ఇచ్చే ఆలోచన చేశాం. ఇప్పటికే 150 బస్సులను వారికి అందజేసి రాష్ట్ర ఆర్థిక నిర్మాణంలో మహిళలను భాగస్వాములను చేస్తున్నాం. మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నామని తెలిపారు.

రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు క్యూ ఆర్ కోడ్ తో కూడిన ప్రత్యేక కార్డులు అందజేయాలని నిర్ణయించామని ముఖ్యమంత్రి చెప్పారు. వారికి ప్రతీ సంవత్సరం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ వివరాలతో పాటు పూర్తి వివరాలను ఆ కార్డులో పొందుపరుస్తాం. రాష్ట్రంలో మహిళలు మహాలక్ష్మిలా మారి సగర్వంగా నిలబడాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రానికి రైతే వెన్నెముక. అందుకే రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది. ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేశాం. కేవలం ఎనిమిది నెలల్లో 25లక్షల, 35వేల,964 మంది రైతులకు రూ.20,617 కోట్లు రుణమాఫీ చేసి అన్నదాతల రుణం తీర్చుకున్నాం. రూ.15,333 కోట్లతో రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి సాయాన్ని ఎకరాకు రూ.12వేలకు పెంచాం. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంతో భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబానికి ఏడాదికి రూ.12వేలు అందిస్తున్నామని వివరించారు.

వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామని సీఎం తెలిపారు. దీనివల్ల రైతులకు అదనపు ఆదాయం లభించడమే కాకుండా రాష్ట్రంలో సన్న ధాన్యం దిగుబడి భారీగా పెరిగింది. దీంతో 275 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచింది. పెరిగిన ధాన్యం ఉత్పత్తికి తగినట్టుగా రాష్ట్రవ్యాప్తంగా 8వేలకు పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాం. రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులు దళారుల బారిన పడకుండా చూస్తున్నామని పేర్కొన్నారు. భూ వివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగా భూ భారతి2025 చట్టాన్ని తీసుకువచ్చాం. భూ హక్కుల రికార్డులు పక్కాగా నిర్వహించి, భూ యజమానులకు భరోసా కల్పిస్తున్నాం. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని తెలిపారు.

యువతే మన భవిష్యత్తు... అందుకే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన16నెలల్లోనే 60వేలకు పైగా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసి, నియామక పత్రాలను అందించామని రేవంత్ చెప్పారు. డీఎస్సీ ప్రకటించి 10వేల మందికి పైగా ఉపాధ్యాయులను నియమించాం. అంతర్జాతీయ పెట్టుబడులు రావడంతో ప్రైవేట్ రంగంలో లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాం. వైద్యరంగంలో, పోలీస్, నీటి పారుదల, సింగరేణి కాలరీస్, ఇలా వివిధ రంగాలలో ఖాళీలను భర్తీ చేస్తూ నిరుద్యోగులకు భరోసా కల్పిస్తున్నామని అన్నారు. సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేసి యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నాం.వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్శిటీని ఏర్పాటు చేయబోతున్నామని వివరించారు.

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య, వైద్య రంగాల్లో ప్రక్షాళనకు విప్లవాత్మక చర్యలు తీసుకున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉందని మేం విశ్వసించాం. ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలల్లో విద్య ప్రమాణాలు పెంచేందుకు విద్యా కమిషన్ ను నియమించాం. మెరుగైన విద్య వ్యవస్థ ఏర్పాటుకు సమగ్ర విధానాన్ని రూపొందించాలని కమిషన్ ను ఆదేశించాం. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రీ స్కూల్ విధానం తీసుకువచ్చే ఆలోచన చేస్తున్నాం. ప్రభుత్వ గురుకులాలు, హాస్టల్స్ లో మెస్ చార్జీల సమస్యను పరిష్కరించాం. గతంలో ఎప్పుడూ లేని విధంగా డైట్ చార్జీలను 40శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులంతా ఒకే ప్రాంగణంలో చదువుకునేలా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. తొలి దశలో రూ.11,600కోట్లతో 58 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం చేపట్టామని పేర్కొన్నారు.

రాష్ట్రంలోని ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నాం. వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఉస్మానియా ఆసుపత్రికి పూర్వ వైభవం తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నాం. ఇందుకోసం 30 ఎకరాల్లో రూ.2,700 కోట్లతో కొత్త ఉస్మానియా ఆసుపత్రి భవనాలను నిర్మిస్తున్నాం. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నాం. రిజర్వేషన్లు పెంచి బలహీన వర్గాల వారికి అండగా నిలవాలన్నదే ప్రజా ప్రభుత్వ విధానం. బీసీలకు స్థానిక సంస్థల్లో, విద్య, ఉద్యోగాలలో 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు తీసుకున్నాం. కులగణన ద్వారా దేశానికే తెలంగాణను ఆదర్శంగా నిలిపాం. శాస్త్రీయంగా కులగణన నిర్వహించింది. బీసీల లెక్క 50.36 శాతంగా తేల్చాం. దానికి అనుగుణంగా బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచే నిర్ణయం తీసుకున్నాం. శాసనసభ,శాసన మండలిలో బిల్లులు ప్రవేశపెట్టి ఆమోదించుకున్నాం. తెలంగాణ బాటలోనే కేంద్ర ప్రభుత్వం జనగణలోకులగణన చేపట్టేందుకు సిద్ధమైంది. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఉపకులాలవర్గీకరణపై మా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంది. ఎస్సీ ఉప కులాను మూడు గ్రూపులుగా విభజించి చట్టబద్ధత కల్పించాం.ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 4 ను తెలంగాణ సోషల్ జస్టిస్ డే గా జరపాలని నిర్ణయించాం. సంక్షేమ పథకాలను పటిష్టంగా అమలు చేసి పేదలకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఇండ్లు లేని నిరుపేదల కోసం ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఆర్థిక సాయం అందిస్తున్నాం. ఈ పథకం ద్వారా నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేస్తున్నాం. రూ.22,500 కోట్లతో 4లక్షల 50వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. నిజమైన లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేస్తున్నాం. ఎంపిక చేసిన కొంతమందికి తొలి దశలో లక్ష రూపాయలు చెల్లించాం. మే 20 నాటికి 5,364 ఇందిరమ్మ లబ్దిదారులకు 53కోట్ల 64లక్షల రూపాయలు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమచేసాం.పేదల ఆకలి తీర్చడమే కాదు, వారు ఆత్మగౌరవంతో జీవించేలా సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించాం. సంక్షేమ పథకాల చరిత్రలో సన్న బియ్యం ఒక ట్రెండ్ సెట్టర్. తెలంగాణలో మూడు కోట్ల మంది సన్న బియ్యం పథకం ద్వారా లబ్ది పొందుతున్నారు. ఇది విప్లవాత్మక మార్పు. ఖమ్మం జిల్లా సారపాకలో స్వయంగా నేను సన్నబియ్యం లబ్దిదారుల ఇంట్లో భోజనం చేశాను. ఆ రోజు వారి కళ్లలో చూసిన ఆనందం నా గుండెల్లో ఎప్పటికీ నిలిపోతుంది.పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణను తీర్చి దిద్దే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతోంది.దావోస్, సింగపూర్,జపాన్ లాంటి దేశాల్లో పర్యటించిఇప్పటి వరకు 3లక్షల కోట్లకుపైగా పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకున్నాం. ఐటీ దిగ్గజాలైన గూగుల్, మైక్రోసాఫ్ట్, హెచ్.సీ.ఎల్, కాగ్నిజెంట్ వంటి పెద్ద పెద్ద కంపెనీలు హైదరాబాద్ లో తమ సంస్థలను విస్తరిస్తున్నాయి. తెలంగాణ రైజింగ్ లో ఇదొక తొలి మెట్టు. ప్రపంచ దేశాల నగరాలకు ధీటుగా హైదరాబాద్ ను తీర్చదిద్దేందకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. మూసీ నదికి పూర్వ వైభవం తెచ్చేందుకు మూసీ పునరుజ్జీవనం ప్రాజెక్టును చేపడుతున్నాం. బాపూఘాట్ ను అంతర్జాతీయ స్థాయిలో గాంధీ సరోవర్ గా తీర్చిదిద్దాలని నిర్ణయించాం.

అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీని నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. 30వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయబోతున్నాం. ఏఐ సిటీ, స్పోర్ట్స్ సిటీ, ఫార్మా సిటీలతో పాటు లైఫ్ సైన్సెస్, హెల్త్ సిటీలను ఏర్పాటు చేస్తాం. ఇందుకోసం ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీని ఏర్పాటు చేశాం. రాష్ట్రంలో మౌలిక సదుపాయాలలో భాగంగా విమానాశ్రయాల సంఖ్యను పెంచుకునేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే మామునూరు విమానాశ్రయం పునరుద్ధరణకు అన్ని అనుమతులు సాధించాం. హైదరాబాద్ నగర అభివృద్ధి లక్ష్యంగా దాదాపు 18వేల కోట్ల రూపాయలతో రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాం. రీజనల్ రింగ్ రోడ్ నుంచి ఔటర్ రింగ్ రోడ్డు వరకు రేడియల్ రోడ్లు నిర్మించబోతున్నాం. రీజనల్ రైల్ తో పాటు మెట్రో రైల్ విస్తరణ చేపడుతున్నాం. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రూ.24వేల కోట్లతో మెట్రో రైలు రెండో దశ విస్తరణ ప్రాజెక్టును చేపడుతున్నామని ముఖ్యమంత్రి వివరించారు.

శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖను మరింత పటిష్టపరిచాం. డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపేందుకు చర్యలు తీసుకున్నాం. ఇండియా జస్టిస్ రిపోర్ట్2025 ప్రకారం దేశంలోనే తెలంగాణ పోలీస్ నెంబర్ వన్ గా నిలిచింది. హైదరాబాద్ నార్కోటిక్ ఎన్ ఫోర్స్ మెంట్ విభాగానికి దుబాయ్ లో అంతర్జాతీయ అవార్డు లభించింది. ఇది మనకు ఎంతో గర్వకారణం. దేశ రక్షణ, సమగ్రత విషయంలో రాజకీయాలకు అతీతంగా మద్దతుగా నిలుస్తున్నాం. పహల్గామ్ దాడుల ఘటనలో మన సైన్యానికి, కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ప్రకటించడమే ఇందుకు నిదర్శనం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో'భారత్ సమ్మిట్' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాం. ఈ కార్యక్రమం ద్వారా హైదరాబాద్ ను అంతర్జాతీయ వేదికగా మార్చాం. ప్రపంచవ్యాప్తంగా 100కు పైగా దేశాల నుంచి దాదాపు 450 మంది ప్రతినిధులు ఈ సమ్మిట్ లో పాల్గొన్నారు. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ గారు అందించిన అలీన విధాన స్ఫూర్తితో ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సమ్మిట్ లో చర్చించాం. భారత్ సమ్మిట్ వేదికగా తెలంగాణ రైజింగ్ ను ప్రపంచం దృష్టికి తీసుకెళ్లాం. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రపంచ సుందరి పోటీలకు ఆతిథ్యం కల్పించాం. తెలంగాణ జరూర్ ఆనా అంటూ వందకు పైగా దేశాల నుంచి 72వ మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చారు. వారంతా తెలంగాణ చారిత్రక కట్టడాలను, టూరిస్ట్ ప్రదేశాలను సందర్శించి తెలంగాణ చారిత్రక వైభవాన్ని ప్రపంచ నలుదిశలా చాటారు. 2047 నాటికి భారత దేశం వందేళ్ల స్వాతంత్ర్య వేడుకలకు సిద్ధమవుతుంది. దేశాన్ని 30 ట్రిలియన్ ఎకానమీ తీర్చిదిద్దడంలో తెలంగాణను అగ్రభాగాన నిలిపేందుకు ప్రయత్నం చేస్తున్నాం. అందుకే తెలంగాణ రైజింగ్2047 భవిష్యత్ ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నాం. వచ్చే పదేళ్లలో తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిద్దాలని నిర్ణయించాం. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో ముందుకు వెళుతున్నాం. తెలంగాణ రైజింగ్ మనల్ని నడిపించే మంత్రం. 2047నాటికి దేశంలోనే కాదు, ప్రపంచంలోనే తెలంగాణను నెంబర్ వన్ గా నిలిపే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. పారదర్శక పరిపాలనతో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజా ప్రభుత్వానికి మీరంతా అండగా ఉంటారని ఆశిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ వ్యాఖ్యానించారు.



## డల్లాస్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

(మొదటి పేజీ తరువాయి)



పెప్పర్ ఎరినా సభా ప్రాంగణంలోకి కేటీఆర్ వచ్చినప్పుడు ఒక్కసారిగా జై తెలంగాణ.. జై కేసీఆర్ నినాదాలు మారుమోగాయి. తమ ముందుకు వచ్చిన తెలంగాణ భవిష్యత్ ఆశాకిరణం కేటీఆర్ కు షేక్ హ్యాండు ఇవ్వడానికి, ఆయనతో సెల్ఫీలు తీసుకోవడానికి ఎన్నారైలు పెద్దఎత్తున పోటీపడ్డారు. భారీ సెక్యూరిటీ ఉన్నా కూడా లెక్కచేయకుండా కేటీఆర్ ను కలుసుకోవడానికి దూసుకువచ్చారు. అందరిని చిరునవ్వుతో పలకరిస్తూ జై తెలంగాణ అని నినదిస్తూ సభా ప్రాంగణం మొత్తం కేటీఆర్ కలియతిరిగారు. ఇక ఒకనాటి తెలంగాణ కష్టాలను, కన్నీళ్లను, బతకు చిత్రాన్ని, కేసీఆర్ నాయకత్వంలో తొమ్మిదేండ్లలోనే తెలంగాణ ఎగురవేసిన విజయపతాకాన్ని వివరించిన కేటీఆర్ ప్రసంగం సభకు హాజరైన ప్రతిఒక్కరి మనసు గెలుచుకుంది. కేటీఆర్ చారిత్రక ప్రసంగానికి ఎన్నారైలు ఫిదా అయ్యారు. ఉద్యమ ప్రయాణంలో, పదేళ్ల బీఆర్ఎస్ ఉజ్వల ప్రస్థానంలో ఎన్నారైలు పోషించిన పాత్ర గురించి కేటీఆర్ చెప్పిన తీరు వారిని విశేషంగా ఆకట్టుకుంది. సభా ప్రాంగణం చప్పట్లు, కేరింతలతో మారుమోగింది. తెలుగువారికి ఉన్నది రెండు రాష్ట్రాలు కాదు మూడు రాష్ట్రాలు అన్నప్పుడు ఈలలతో ఎన్నారైలు రెస్పాండ్ అయ్యారు. టెక్సాస్ ను మూడో తెలుగు రాష్ట్రంగా, డల్లాస్ ను డల్లాసపురంగా కేటీఆర్ పిలిచినప్పుడు ఎన్నారైలు చప్పట్లతో సభా ప్రాంగణాన్ని మారుమోగించారు. ప్రపంచం అంతా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ మీద అనుమానాలు, భయాలు వ్యక్తం చేస్తుంటే మార్పును ఆస్వాదించిన వారే విజయం సాధిస్తారని భవిష్యత్ మీద భరోసాను కల్పించిన కేటీఆర్ మాటలు ఎన్నారై కమ్యూనిటీల్లో కొత్త ఉత్తేజాన్ని నింపాయి.. ఇక ప్రాంతాలతో సంబంధం లేకుండా తెలుగు విద్యార్థులకు కలుగుతున్న ఇమిగ్రేషన్ ఇబ్బందులపై న్యాయసహాయం అందిస్తామని కేటీఆర్ చెప్పినప్పుడు విద్యార్థులంతా లేచి నిలబడి ధన్యవాదాలు తెలిపారు. ఇక ప్రసంగం పూర్తయ్యాక కేటీఆర్ అమెరికాలోని అనేక రాష్ట్రాలనుంచి తరలివచ్చి తమ అభిమానాన్ని చాటుకున్న ఎన్.ఆర్.ఐలతో ఎంతో ఓపికగా ఫోటోలు దిగారు. కేటీఆర్ ప్రసంగాని కంటే ముందు నిర్వహించిన తెలంగాణ ధూంధాం కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఎన్నారైలను విశేషంగా ఆకట్టుకున్నాయి. గోరేటి వెంకన్న, రసమయి బాలకిషన్, మధుప్రియల ఆటపాటలకు సభా ప్రాంగణం మొత్తం ఉర్రూతలూగింది.

## రెవెన్యూ వ్యవస్థలో మరో ముందడుగు

(మొదటి పేజీ తరువాయి)

ఆ తర్వాత మే 5వ తేదీ నుంచి 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాం. తాజాగా జూన్ 3వ తేదీ (నేటి) నుంచి 20 వరకు రాష్ట్ర వ్యాప్తంగా భూ భారతి చట్టంలో భాగంగా మిగిలిన అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్నీ రెవెన్యూ గ్రామాలకు తహశీల్దార్ తో కూడిన బృందం వెళ్తుంది. ప్రజల వద్దకే రెవెన్యూ అనే నినాదంతో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కరిస్తుందన్నారు.

ఆనాటి ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వల్ల రైతులు వారి ప్రమేయం లేకుండానే భూ సమస్యల్లో చిక్కుకున్నారని, సమస్యల గురించి ఎవరిని సంప్రదించాలో తెలియని పరిస్థితి ఉండేదని, ఏ సమస్యకైనా కోర్టు మెట్లు ఎక్కవలసిందేనని, కానీ ఈనాడు ఈ ఇందిరమ్మ ప్రభుత్వం వారి వద్దకే వెళ్లి ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగానే వారి సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. ఇప్పటికే ఈ దిశగా ప్రభుత్వం చేపట్టిన చర్యలు విజయవంతమయ్యాయని అన్నారు. మొదటగా నాలుగు పైలట్ మండలాల్లో 72 రెవెన్యూ గ్రామాలలో నిర్వహించిన సదస్సుల్లో 13 వేలకు పైగా దరఖాస్తులు రెండో విడతలో 28 మండలలో 421 రెవెన్యూ గ్రామాలల్లో నిర్వహించిన సదస్సుల్లో 42 వేల దరఖాస్తులు వచ్చాయి. వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేసి ఇప్పటి వరకు 60 శాతం వరకు భూ సమస్యలు పరిష్కరించడం జరిగింది. అధికంగా సాదా బైనామాలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయని, ఈ అంశం కోర్టు పరిధిలో ఉందని, దీనికి త్వరలో పరిష్కారం చూపిస్తామని తెలిపారు. ప్రభుత్వానికి ప్రజలకు రెవెన్యూ శాఖ వారధిగా ఉంటుందని, ఈ విభాగం సమర్థవంతంగా పనిచేసినప్పుడే ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు ఆకాంక్షలు నెరవేరి ప్రభుత్వం కోరుకున్న ఫలితాలు లభిస్తాయన్నారు. ప్రజలు కోరుకుంటున్న దిశలో రెవెన్యూ వ్యవస్థ పనిచేయాలన్నారు. గత ప్రభుత్వంలో కొందరికే పరిమితమైన రెవెన్యూ సేవలు గ్రామ స్థాయిలో అందించడానికి తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో ముందుకు వెళ్తుందన్నారు. ముఖ్యంగా కలెక్టర్లు మానవీయ కోణంలో భూ సమస్యలు పరిష్కరించాలని, ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించి భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.

ఈ రెవెన్యూ సదస్సుల్లో భాగంగా ప్రజల వద్దకు వెళ్లే రెవెన్యూ యంత్రాంగం మానవతా దృక్పథంతో వ్యవహరించి ప్రజలతో మమేకం కావాలని, వీలైనంతవరకూ వారి సమస్య పరిష్కారం చేసేలా వ్యవహరించాలన్నారు. భూభారతి చట్టంలో భాగంగా గ్రామ పరిపాలన అధికారులను (జి.పి.ఓ.) అతి త్వరలో నియామక పత్రాలను అందజేసి మండలాల్లో నియమించబోతున్నామని ప్రకటించారు, గ్రామ పాలన అధికారుల 10,954 పోస్టుల భర్తీకి జి.ఓ. విడుదల చేయగా 5వేలకు పైగా దరఖాస్తులు అందాయని, ఇందులో మే 25 తేదీన నిర్వహించిన పరీక్షకు 4,588 మంది అభ్యర్థులు హాజరు కాగా తుది మెరిట్ జాబితాలో 3,550 మంది అభ్యర్థులు ఎంపిక అయ్యారని తెలిపారు. అలాగే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో భూముల రిజిస్ట్రేషన్ సమయంలో డాక్యుమెంట్లతో పాటు సర్వే మ్యాపు జతపరచాలని భూభారతి చట్టంలో పేర్కొనడం జరిగింది. ఇందుకు అనుగుణంగా సర్వే సెటిల్ మెంట్ విభాగాన్ని బలోపేతం చేస్తున్నాం. మొదటి దశలో ఆరు వేల మంది సర్వేయర్లను రెండు నెలల్లో నియమించబోతున్నాం. తరతరాలుగా నక్షా లేని 413 గ్రామాలలో పునఃసర్వే నిర్వహించబోతున్నాం. ఇప్పటికే 5 మండలాల్లో ప్రయోగాత్మకంగా సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా టిజిఆర్ఏసి (TGRAC - తెలంగాణ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్స్ సెంటర్) ద్వారా సర్వే రికార్డులను (మ్యాపులు) డిజిటలైజేషన్ కు శ్రీకారం చుట్టడం జరిగిందని, ఇందుకు సంబంధించి 3 మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామన్నారు.



## తెలంగాణకు శనిగా మారిన కాంగ్రెస్, బీఆర్ఎస్

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణకు పట్టిన శని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. రెండు పార్టీలు తెలంగాణ నిధులను దుర్వినియోగం చేశాయని మండిపడ్డారు. కేసీఆర్ నీళ్ల పేరుతో నిధులు దుర్వినియోగం చేశారని అన్నారు. నాడు రేవంత్ రెడ్డి.. సోనియా గాంధీని తెలంగాణ దెయ్యం అన్నారు.. ఆయనకు ముఖ్యమంత్రి పదవి ఇవ్వగానే దేవత అంటున్నారు అని ఘాటు విమర్శలు చేశారు.

బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ అమర వీరుల ఆకాంక్షలను నెరవేరుస్తాం. తెలంగాణను 10 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారు. ఇది కాంగ్రెస్ నేతలు రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ పాపం కాదా!. తెలంగాణకు పట్టిన శని బీఆర్ఎస్, కాంగ్రెస్. దోపిడీ, దగా, మోసం చేయడంలో దొందుదొందే. తెలంగాణను దోచుకుంటున్న పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్.

తెలంగాణను రక్షించుకోవాల్సిన అవసరముంది. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను పాతర వేయాల్సిందే. తెలంగాణను అభివృద్ధి చేయాల్సిన బాధ్యతను బీజేపీ తీసుకుంటుంది. పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు తెలంగాణ నినాదానికి కట్టుబడిన పార్టీ బీజేపీ. తెలంగాణ ఉద్యమానికి కొంతమంది వెన్నుపోటు పొడిచారు. కేసీఆర్ నీళ్ల పేరుతో నిధులు దుర్వినియోగం చేశారు. తెలంగాణ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు. సిద్ధాంతపరమైన విభేదాలు ఉన్నప్పటికీ తెలంగాణ కోసం ఇతర పార్టీలతో కలిసి పోరాటం చేసింది. 11 ఏళ్ల పాలన తర్వాత తెలంగాణ ప్రజలు ఆత్మపరిశీలన చేసుకోవాలి.

బంగారు తెలంగాణ ఎక్కడ?. కేసీఆర్ బంగారు తెలంగాణ చేస్తా అన్నారు. ఆయన కుటుంబం మాత్రం అయ్యింది. ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలా దోచుకున్నారు. నాడు దెయ్యం.. నేడు దేవత అయ్యిందా?. నాడు రేవంత్ రెడ్డి.. సోనియా గాంధీని తెలంగాణ దెయ్యం అన్నారు. ఆయనకు ముఖ్యమంత్రి పదవి ఇవ్వగానే దేవత అంటున్నారు. సకల జనుల సమ్మె పేరుతో ఉద్యమించిన వారి మీద, అమరవీరుల మీద ఒట్టేసి చెబుతున్నాను. తెలంగాణను అభివృద్ధి చేసి చూపిస్తాం' అని హామీ ఇచ్చారు.

బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ..'రాజ్‌నాథ్ సింగ్ హైదరాబాద్‌కు వచ్చి తెలంగాణకు సపోర్ట్ చేశారు. సుష్మా స్వరాజ్ తెలంగాణ బిడ్డలారా చనిపోకండి మీకు అండగా నేను ఉన్నాను అని భరోసా ఇచ్చారు. ఇంకా రాజకీయం చేయొద్దు పిల్లలు చనిపోతున్నారు బిల్లు పెట్టండి అని చెప్పింది బీజేపీనే. ఈ నీళ్ళు, నిధులు, నియామకాల కోసం యువకులు పోరాటం చేశారు. కానీ, తెలంగాణ కాంగ్రెస్ నేతృత్వంలో తిరోగమన దిశలో తెలంగాణ పోతుంది. తెలంగాణ తన గొప్పదనం చాటి చెప్పాలంటే బీజేపీతోనే సాధ్యం' అని అన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక



# పాలనలో లోపాలను కవులు ఎత్తిచూపాలి

(మొదటి పేజీ తరువాయి)




సోమవారం యువ కవి సమ్మేళనం అన్ని భాషల్లో నిర్వహించామన్నారు. 35 ఏళ్లలోపు కవులు ఈ సమ్మేళనంలో పాల్గొని కవితాగానం చేశారని తెలిపారు. కేసీఆర్ గారు దిక్సూచీలా, దారిదీపంలా నిలబడి ఉద్యమ దిశానిర్దేశం చేశారని.. ఆయన సాగించిన పోరాటాలు, వందలాది మంది త్యాగాలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న రోజు ఈ రోజు అన్నారు.

కవులు ఏ పాలకుడి ముందు తలవంచకూడదని.. పాలనలో లోపాలను ఎప్పటికప్పుడు ఎత్తిచూపాలన్నారు. పాలకుడి స్థానంలో ఎవరున్నా కవులు, సాహితీవేత్తలు ఈ పని చేయాలని సూచించారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా నిజాన్ని నిర్భయంగా చెప్పేవాడే కవి అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం సాగించిన పోరాటం, అమరుల త్యాగాలు, ఈ ప్రాంతం ఉమ్మడి రాష్ట్రంలో దగా పడిన వైనాన్ని కవులు, సాహితీవేత్తలు అద్భుతంగా చెప్పారని గుర్తు చేశారు. రేపటి తెలంగాణ అభివృద్ధి, వికాసం కోసం సాహిత్య సృజన కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ వనరులను పరిరక్షించుకోవాలన్నా, నీళ్లు.. నిధులు హక్కులు కాపాడుకోవాలన్నా అందుకు కవులు, సాహితీవేత్తల సహకారం అవసరం అన్నారు. ఈ అంశాలపై తెలంగాణ జాగృతి చేపట్టబోయే కార్యక్రమాలకు చేయూతనందించాలని కోరారు.

రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు యువ వికాసం కార్యక్రమాన్ని ప్రారంభించాలని తలపెట్టి రద్దు చేసుకుందని అన్నారు. తెలంగాణతో సంబంధం లేని రాజీవ్ గాంధీతో పేరుతో కాకుండా తెలంగాణ ఉద్యమకారుల పేరుతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని తెలంగాణ జాగృతి డిమాండ్ చేసిందని గుర్తు చేశారు. అర్హుల ఎంపికలో లోపాలున్నాయని కార్యక్రమ ప్రారంభాన్ని వాయిదా వేసుకున్న ప్రభుత్వం పథకానికి తెలంగాణ ఉద్యమకారుల పేరు పెట్టేందుకు మాత్రం సిద్ధంగా ఉన్నట్టు కనిపించడం లేదన్నారు. తెలంగాణ తల్లి విగ్రహ రూపశిల్పి బీవీఆర్ చారి పుట్టిన రోజు, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ఒకే రోజు కావడం సంతోషకరమన్నారు. సాహిత్యం, సంస్కృతి వర్ధిల్లిన నేలనే కలకాలం నిలిచి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కంచనపల్లి గోవర్ధన రాజు రచించిన బలమూరి కొండలరాయుడు గేయ కావ్యాన్ని ఎమ్మెల్సీ కవిత ఆవిష్కరించారు. ఆయన సాగిస్తున్న సాహిత్య కృషి ప్రశంసించారు. ఈ కావ్యంతో కాంచనపల్లి భిన్న ప్రక్రియలు సృష్టించగలరని తెలంగాణ సాహితీలోకం అర్థం చేసుకుందన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు పురస్కారాన్ని పొందినందుకు ఆయనను అభినందించారు.

**జై తెలంగాణ అనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

సుదీర్ఘ పోరాటం, వందలాది మంది బలిదానాలు, త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో జై తెలంగాణ అని నినదించని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి నూతన కార్యాలయంలో ఆమె జాతీయ జెండా ఎగుర వేశారు. అనంతరం మాట్లాడుతూ, జాగృతి కొత్త కార్యాలయంలో జెండా ఆవిష్కరణ తనకెంతో గర్వకారణమన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బలిదానాలు చేసిన అమరవీరుల కుటుంబాలు, వారి తల్లుల త్యాగాలు వెలకట్టలేనివని అన్నారు. కేసీఆర్ గారి దృఢ సంకల్పం, దూరదృష్టితోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందన్నారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగాలు చేసుకున్న అమరవీరులకు కనీసం సరైన నివాళులు కూడా అర్పించని ప్రభుత్వం ప్రస్తుతం ఉండటం దురదృష్టకరమన్నారు.



## వెల్టూర్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:

పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామ పంచాయతీ ఆవరణంలో గ్రామ ప్రత్యేకాధికారి వెంకటస్వామి అధ్యక్షతన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా.. గ్రామ ప్రత్యేక అధికారి వెంకటస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు.వెంకటస్వామి మాట్లాడుతూ... ఎందరో మహానుభావుల పోరాటాలు త్యాగాలతో, సుదీర్ఘ పోరాట అనంతరం 2014లో తెలంగాణ ఆకాంక్ష నెరవేరిందని అన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... సోనియా గాంధీ తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రాన్ని సహకారం చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, బాలచంద్రయ్య,మాజీ జడ్పిటిసి రఘుపతి రెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ మల్లికార్జున్,ఎంఈఓ బాణం విష్ణు, దిండు రవీందర్,గుండెల ఆంజనేయులు,ఇరికిచెట్టి ఆంజనేయులు, డీలర్ విజయ్ కుమార్, వడ్డే శేఖర్,కుమ్మరి కొండన, అశోక్ (చిట్టి), ఎండి సాదిక్, లాల్,రుక్మద్దీన్, వివేకానంద,నాగభూషణ్,శివానంద,మిల్లర్ రాజు, నూనె హనుమంతు,చందు రెడ్డి,కావలి వెంకటయ్య, పట్నం సత్తన్న , శంకర్ రెడ్డి ,కురుమయ్య,ఆశా వర్కర్లు,అంగన్వాడి టీచర్లు,గ్రామస్తులు పాల్గొన్నారు.





# పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు..

- పేద ప్రజలందరికీ గూడు, నీడ కల్పించడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం
- పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేసిన ఎమ్మెల్యే నాగరాజు గారు
- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలి
- వర్ధన్నపేటలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ

వర్ధన్నపేట,తెలంగాణ ముచ్చట్లు:

వర్ధన్నపేట టౌన్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో, వర్ధన్నపేట మండలంతో పాటు టౌన్ పరిధిలోని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవితో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదవారి సొంతింటి కలను నిజం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇంటి స్థలం, భూమి పత్రాలు కలిగిన వారికి మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు నిర్ణీత కొలతలతో ఇంటిని నిర్మించుకోవాలని సూచించారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నాలుగు దశల్లో మొత్తం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించనున్నట్లు వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణానంతరం రూ.1 లక్ష, గోడల నిర్మాణం పూర్తయితే మరో లక్ష, స్లాబ్ పూర్తి చేసిన తర్వాత రూ.2 లక్షలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ అవుతుందని చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం గత పాలకుల అప్పులపై అభివృద్ధి కార్యక్రమాలు ఆపకుండా కొనసాగించిందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, సిలిండర్ ధర తగ్గింపు, ఆరోగ్య శ్రీ వర్తింపు, నూతన రేషన్ కార్డులు, సన్నం బియ్యం పంపిణీ వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. అలాగే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసినట్టు చెప్పారు. గత పదేళ్లుగా ప్రజలు ఎదురుచూస్తున్న ఇళ్ల మంజూరు ప్రక్రియను కొత్త ప్రభుత్వం పదిహేను నెలల్లో ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఇళ్ల మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జెడ్పీ సీఈఓ, డిసివో, హౌసింగ్ పీడీ, ఎమ్మార్వో, ఎంపీడీవోతో పాటు సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అమరవీరుల స్థూపం వద్ద ఘన నివాళులు అర్పించిన బీఆర్ఎస్

సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:

సత్తుపల్లి పట్టణంలో సండ్ర వెంకట వీరయ్య క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం జాతీయ జెండాని ఎగరవేసి జేజేలు పలికారు. బోసు బొమ్మ సెంటర్ లోని అమరవీరుల స్థూపం వద్ద , తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అశువులు బారిన తెలంగాణ రాష్ట్ర సమరయోధులకు ఘన నివాళులు అర్పించి, జోహార్లు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కూసంపూడి మహేష్, కొత్తూరు ఉమా,వనమా వాసు, షేక్ రఫీ, దొడ్డ శంకర్ రావు, మల్లూరు అంకం రాజు,మాధురి మధు,అమరవరపు కృష్ణారావు, జావూద్ భాష, గండ్ర రఘు, నరకుళ్ళ శ్రీనివాసరావు,నడ్డి ఆనందరావు,మారుతి సూరిబాబు, మేకల నరసింహారావు,మణికంఠ శ్రీనివాసరావు,బెల్లంకొండ రాము, మిద్దె శ్రీను,తూత జగన్మోహన్రావు,అద్దంకి అనిల్,వల్లభనేని పవన్, పర్వతనేని వేణు ,పంతంగి సాంబశివరావు,క్లబ్ వెంకటేశ్వరరావు, ఎస్.కె.యాకూబ్ పాషా,ఎస్.కె.జావిద్,తడికమళ్ళ ప్రసాదరావు,శివ,లక్ష్మీనరసయ్య, ఎస్.కె. బాబు,గాదె సురేష్,దాడి రఘు,పంతంగి సాంబశివరావు, జొన్నలగడ్డ విజయ్,బలుసుపాటి ధను, బంకబండారు,వేముల మారేష్,చాపల వెంకటేశ్వరరావు, పువ్వానపు వెంకటేశ్వరరావు, పూచి నాగరాజు,ఎస్.కె దావూద్, రామిశెట్టి కృష్ణ,వినుకొండ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు!

- వేడుకల్లో 100 అడుగుల జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి.

సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:



సత్తుపల్లి పట్టణం లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్. సత్తుపల్లి బస్టాండ్ రింగ్ రోడ్ వద్ద తెలంగాణ అమరవీరులకు టీజెఏసి అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించారు. సత్తుపల్లి పట్టణం లో యుపిఎస్ స్కూల్ లో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి, నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మరియు సత్తుపల్లి పట్టణం లో మున్సిపల్ ఆఫీస్ ముందు మెయిన్ రోడ్ మీద గల వున్న మన దేశ చరిత్ర కలిగిన మహనీయులు విగ్రహాలు ఒక్కటిగా అందరి విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు.

సత్తుపల్లి పట్టణం, మున్సిపల్ ఆఫీస్ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతి పిత మహాత్మా గాంధీజీ విగ్రహంకు పూలమాల వేసి, ప్రజలు అందరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ 100 అడుగుల జాతీయ జెండా ఆవిష్కరించిన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి.

ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమీషనర్, మున్సిపల్ సిబ్బంది, సత్తుపల్లి పట్టణం, మండలం, సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్ ,గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ అనుబంధ సంఘాలు,తెలంగాణ వాదులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనగలరు.





# తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది

- తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది
- మెదక్‌లో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకలు
- ప్రభుత్వ ప్రజా వ్యవహారాల సలహాదారు కే. కేశవరావు

మెదక్,తెలంగాణ ముచ్చట్లు:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మెదక్ కలెక్టరేట్ లో ఘనమైన వేడుకలు జరిగాయి. ప్రభుత్వ ప్రజా వ్యవహారాల సలహాదారు కే. కేశవరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ ఎ. రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ, బంగారు తెలంగాణ లక్ష్యంతో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. 'తెలంగాణ రైజింగ్ - 2047' కార్యక్రమం కింద పేదల సంక్షేమం, సమగ్ర పాలసీలు, మౌలిక వసతుల అభివృద్ధి, పారదర్శక పాలనపై దృష్టి సారించినట్లు వివరించారు.

ప్రభుత్వ పథకాలు - మెదక్‌లో అమలు:

- మహిళల సంక్షేమం: మహాలక్ష్మి పథకం ద్వారా 2.38 కోట్ల ఉచిత ఆర్టీసీ ప్రయాణాలు నమోదయ్యాయి, రూ. 69 కోట్ల ప్రయోజనం లభించింది. రూ. 500కి 4.68 లక్షల వంటగ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసి, రూ. 13.18 కోట్ల సబ్సిడీ అందించారు. గృహజ్యోతి పథకంలో లక్షకు పైగా వినియోగదారులకు జీరో బిల్లులు, రూ. 54.24 కోట్ల సబ్సిడీ ఇచ్చారు.
- వ్యవసాయం: రూ. 20,617 కోట్లతో 25.35 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేశారు. మెదక్‌లో 87,491 మంది రైతులకు రూ. 645 కోట్ల రుణమాఫీ, రైతు భరోసా పథకం ద్వారా 2.26 లక్షల మందికి రూ. 140.7 కోట్లు అందాయి. వానాకాలంలో 70,815 మంది రైతుల నుంచి 2.95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, రూ. 573.6 కోట్లు చెల్లించారు.
- ఆరోగ్యం, విద్య: ఆరోగ్యశ్రీ పరిధిని రూ. 10 లక్షలకు పెంచి, 14,796 మందికి రూ. 38 కోట్లతో చికిత్స అందించారు. మెదక్‌లో మెడికల్, నర్సింగ్ కళాశాలలు ప్రారంభమయ్యాయి. 10వ తరగతి ఉత్తీర్ణత 96.87% నమోదైంది. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రాజెక్టుకు రూ. 200 కోట్లు కేటాయించారు.
- ఇతరం: 13,922 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం ఉచితంగా పంపిణీ చేశారు. భూ భరతి చట్టం అమలు, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సదస్సులు నిర్వహిస్తున్నారు. వన మహోత్సవం ద్వారా 34 లక్షల మొక్కలు నాటే లక్ష్యం పెట్టుకున్నారు.

పోలీసు శాఖ మత్తుపదార్థాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణలో చక్కగా పని చేస్తోందని ప్రశంసించారు. ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తోందని, పారదర్శక పాలనతో తెలంగాణను ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

## కార్మిక నేత కుటుంబానికి గ్రామీణ వైద్యుల సాయం!

సత్తుపల్లి, ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు:



వేంసూరు మండలం, సిఐటియు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు మల్లూరు చంద్రశేఖర్ సతీమణి వెంకటేశ్వరి ఇటీవల ప్రమాదవశాత్తూ కిందపడగా ఆమె ఎడమ కాలుకు ఫ్యాక్చర్ అవగా మే నెల 19 న ఖమ్మం నగరంలో వైద్య సర్జరీ చేసి ప్లేట్స్,స్ప్రింగ్స్,రాడ్స్ కాలులో అమర్చి శస్త్ర చికిత్స చేసిన విషయం పాఠకులకు విదితమే.అట్టి విషయాన్ని తెలుసుకున్న గ్రామీణ వైద్యులు రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్ వెల్ఫేర్ అసోసియేషన్ వేంసూరు మండల కమిటి ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో మల్లూరు నివాస గృహంలో మంచానికి పరిమితమైన చంద్రశేఖర్ సతీమణి వెంకటేశ్వరిను పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించారు. అనంతరం మందుల ఖర్చుల కోసం డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న సంగతి తెలుసుకొని ఐదువేల రూపాయల ఆర్థిక సాయం చేశారు. మల్లూరు వారికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.పి. డబ్ల్యూ.ఏ. సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు అర్చేపల్లి కృష్ణ మోహన్,ఓగిరాల సత్యనారాయణ, పెరకలపాటి శ్రీనివాసరావు,మైసా సురేష్,నూజివీడు సదాశివరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పెనుబల్లి మండల పరిధిలోని లంకపల్లి ఏరియా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గుడిమెట్ల బాబు పరామర్శించారు. కల్లూరుగూడెం గ్రామానికి చెందిన మిత్రులు శ్రీనివాసరెడ్డి పరామర్శించి వెయ్యి రూపాయలు ఆర్థిక సాయం చేశారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక



# ఎన్నో ప్రాణ త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది

- అన్ని రాజకీయ పార్టీలను కెసిఆర్ ఏకం చేయడంతో తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది
- పెద్దమందడి మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

ఎన్నో ప్రాణ త్యాగాలతో, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరిన రోజు అని పెద్దమందడి మండల మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి అన్నారు.సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భా దినోత్సవం సందర్భంగా పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలో జెండా గ్రామ అధ్యక్షుడు మల్లక్ సురేష్ జెండాను ఆవిష్కరించారు .ఈ ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ జడ్పిటిసి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కెసిఆర్ నాయకత్వంలో అన్ని రాజకీయ పార్టీలను,అన్ని వర్గాల ప్రజలను ఏకం చేయడంతోనే తెలంగాణ రాష్ట్రం కల సహకారమైందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరులను స్మరించుకుంటూ...ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, గ్రామ అధ్యక్షుడు మల్లక్ సురేష్ కుమార్, గ్రామ మాజీ రైతుబంధు అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, అశోక్ (చిట్టి) కొండారెడ్డి,వెంకటయ్య,సుద్దబాయి రాజు,బోయ శ్రీను,నక్కల భాస్కర్,హనుమంతు రెడ్డి, రంజిత్ కుమార్ గౌడ్,గుండెల సుభాష్, మాలే వెంకటయ్య, చింతల శ్రీను,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.





# షాద్‌నగర్‌లో రైతులకు నాణ్యమైన విత్తనాల పంపిణీ

- రైతుకు నేస్తం పథకం ద్వారా విత్తనాల బాగులు అందజేత

**షాద్ నగర్,తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని షాద్‌నగర్ నియోజకవర్గంలోని రైతులకు 'రైతుకు నేస్తం' పథకం ద్వారా నాణ్యమైన విత్తనాల బాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగింది. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రైతులకు స్వయంగా విత్తనాల బాగులు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తోందన్నారు. రైతుకు నేస్తం వంటి పథకాల ద్వారా నాణ్యమైన విత్తనాలు అందించి, పంటల దిగుబడి పెంచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. రైతులు అందరికీ ఈ పథకం నుంచి ప్రయోజనం లభించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్, షాద్‌నగర్ ఇన్‌చార్జి వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్, ఫరూక్‌నగర్ వ్యవసాయ విస్తరణ అధికారి తేజ్ కుమార్, స్థానిక నేతలు శ్రీకాంత్ రెడ్డి, బాలరాజు గౌడ్, గంగ మోని సత్తయ్య, శ్రీనివాస్, యదయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. రాష్ట్ర ఏర్పాటుతో సాధించిన విజయాలను గుర్తుచేసుకుంటూ, ప్రజాస్వామ్య విలువలను నిలుపుకుంటూ ఈ వేడుకలు నిర్వహించబడ్డాయి. వీర్లపల్లి శంకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ ఏర్పాటుతో జిల్లాల అభివృద్ధికి నూతన దిశ ఏర్పడిందని అన్నారు. వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి చర్యలను ప్రజలకు గుర్తు చేశారు. ఈ వేడుకలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, విద్యార్థులు, సామాన్య ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ పతాకావిష్కరణ, సాంస్కృతిక కార్యక్రమాలు, అమరవీరులకు నివాళులు ఈ సందర్భంగా నిర్వహించబడ్డాయి.

## ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**

పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొన్నురు శ్రీనివాస్ రెడ్డి తండ్రి నరసింహారెడ్డి కి కాలు ఫ్రాక్చర్ అయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సోమవారం కొత్తకోట రాహుల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు పెద్దమందడి మండల మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి ,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పానుగంటి సురేష్ కుమార్ , రఘు వర్ధన్ రెడ్డి మిగతా మండల నాయకులు తదితరులు పరామర్శించడం జరిగింది.త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు.






# 100 రోజుల కార్యచరణ ప్రణాళిక!

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

సత్తుపల్లి పట్టణంలో గల పురపాలక సంఘంలో 100 రోజుల కార్యచరణ ప్రణాళిక అనే కార్యక్రమాన్ని పురపాలక సంఘ సిబ్బంది మరియు కమిషనర్ చేపట్టారు. సత్తుపల్లి పట్టణ పురపాలక సంఘ కమిషనర్ నరసింహా మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం పురపాలక మరియు పట్టణ అభివృద్ధి శాఖ మాత్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో అన్ని పురపాలక సంఘాలు జూన్ 2 నుండి సెప్టెంబరు 10 వరకు, అన్ని పురపాలక సంఘాలలో శానిటైజర్ మెరుగుపరచడానికి ప్రతి ఇంటింటికి కనెక్షన్ తరువాత దానిని సీక్రిగేషన్ చేసి ఎరువుగా మార్చటం, వర్షాకాలం సమీపిస్తున్నందున పెద్ద డ్రైన్లను పూడిక తీసి,



వచ్చే వర్షపు నీరు మరియు మురుగునీరు సాఫీగా ప్రవహించేటట్లు, యాక్షన్ ప్లాన్లు నిర్వహించటం జరుగుతుంది. ఇప్పుడు 13వ వార్డు, ఎన్టీఆర్ కాలనీలో ప్రవేట్ లేబర్ తోటి ప్రత్యేకమైన శానిటేషన్ జరుగుతుంది. జెసిపి ద్వారా మేజర్ డ్రైన్లు పూడిక తీయటం జరుగుతుందని, అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని ఆయన అన్నారు.

కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది మరియు పురపాలక సంఘ బృందం తదితరులు పాల్గొన్నారు.

# వద్దు బాబోయి మా పల్లెలో మద్యం బెల్ట్ షాపులు!

- ప్రోహిబిషన్ ఎక్సైజ్ కార్యాలయం ఎదుట మహిళల ధర్నా!
- ఎస్ఐ శేఖర్ కు వినతి!

**సత్తుపల్లి, ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు:**

వద్దు బాబోయి మా పల్లెలో మద్యం బెల్ట్ దుకాణాలు వద్దు అంటూ సోమవారం స్థానిక ప్రోహిబిషన్ ఎక్సైజ్ శాఖా కార్యాలయం ఎదుట వేంసూరు మండల పరిధిలోని శంభునిగూడెం గ్రామానికి చెందిన మహిళలు ధర్నా చేశారు. శంభునిగూడెం గ్రామంలో అనుమతులు లేకుండా చిల్లర కొట్టులలో, కూల్ డ్రింక్ షాప్ లలో అక్రమంగా మద్యం అమ్మకాలు చేస్తున్నారని,తమ గ్రామంలో ఐదు మద్యం బెల్ట్ దుకాణాలు తమ కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాయని, మా జీవితాలు బుగ్గిపాలు అవుతున్నాయని, మైనారిటీ తీరని చిన్నారులకు కూడా మద్యం అమ్మకాలు చేస్తూ యదేచ్ఛగా అమ్మకాలు చేస్తున్నారని, పుస్తెలు తాకట్టు పెట్టుకొని మద్యం పోస్తూ తమ భర్తలను బానిసలుగా మారుస్తున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ సీఐ కార్యాలయంలో అందుబాటులో లేకపోవడంతో జర్నలిస్టులు ఇద్దరు కాల్ చేశారు. లిఫ్ట్ చేయని దుస్థితి. మధ్యాహ్నం 2 నుండి 3:30 వరకు రాలేదు. ఆ తరువాయి ఎస్ఐ ముకుంద శేఖర్ కార్యాలయం కు రాగా సమస్యను వివరించి వినతి పత్రాన్ని అందించారు. ఆయన సీఐ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. మహిళల పోరాటానికి సీపీఎం వేంసూరు మండల కార్యదర్శి అర్వపల్లి జగన్మోహన్ రావు, సీనియర్ జర్నలిస్టు,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు,పౌరహక్కుల సంఘం నేత మల్లూరు చంద్రశేఖర్, సత్తుపల్లి పట్టణ సీపీఎం కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు లు మద్దతిచ్చి మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మ్యాన్ పోస్ట్ లో బెల్టు షాపులు తొలగిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్న అమలు చేయలేదని, మహిళా సాధికారిత ఎలా సాధ్యం అవుతుందని అన్నారు. తాగండి వూగండి చావండి అనే నినాదాన్ని పెంచి పోషిస్తే గత పాలకులకు పట్టిన గతే పడుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో తిరుపతమ్మ, సావిత్రి,కాసు,రాధ,మారేశ్వరమ్మ,పద్మ,రమణ,చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.






# తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ తల్లి సోనియమ్మ

**అమరవీరులకు అన్యాయం చేసింది బిఆర్ఎస్ పార్టీ**

**తెలంగాణ రాష్ట్రానికి జాతిపిత ఎప్పటికైనా ప్రొఫెసర్ జయశంకర్ సారే**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి తెలంగాణ తల్లి సోనియమ్మ తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేసిందని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ అమరవీరులకు అన్యాయం చేసిందని,తెలంగాణ రాష్ట్ర జాతిపిత ఎప్పటికైనా ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని పేర్కొన్నారు.వనపర్తిలో నిర్మించి తలపెట్టిన ఐటీ టవర్ కు ప్రొఫెసర్ జయశంకర్ పేరును ఎమ్మెల్యే ప్రకటించారు.దేవుడులాంటి మా చిన్నారెడ్డి ని అవమానపరిచిన మీకు తగిన బుద్ధి చెప్పడం ఖాయం.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా..వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పలువురు తెలంగాణ ఉద్యమకారులను శాలువాలతో ఎమ్మెల్యే సన్మానించారు.అమరవీరుల స్తూపం ఏర్పాటుకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి .తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోమవారం వనపర్తి పట్టణంలోని వివేకానంద చౌరస్తాలో నిర్మించ తలపెట్టిన తెలంగాణ అమరవీరుల స్తూపం శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు.పార్టీలకతీతంగా తెలంగాణ రాష్ట్ర మొత్తం ఏకమై ఉవ్వెత్తు నిరసనలు చేపడితే (చిన్నమ్మ) సుష్మా స్వరాజు గారి తో పాటు ఎంతోమంది పార్లమెంట్లో నిరంతరాయంగా గళం వినిపించిన విషయాన్ని ఆయన గుర్తుకు చేశారు.ఎట్టకేలకు తెలంగాణ తల్లి సోనియాగాంధీ సాహసోపేతమైన నిర్ణయంతో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.తెలంగాణలో దయ్యాల పార్టీలతో పాటు.దేవత లాంటి కాంగ్రెస్ పార్టీ సైతం ఉందని కాంగ్రెస్ పార్టీ పాలనలో నిరుపేదలందరికీ న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు.వనపర్తి లోని తెలంగాణ ఉద్యమకారులను సముచితంగా గౌరవించుకుంటామని వారికి ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, 250 గజాల ఇళ్ల స్థలాలు కేటాయించి తీరుతామని ఎమ్మెల్యే వివరించారు.తెలంగాణ నియోజకవర్గ ప్రజల విలువను కాపాడేందుకు తాను కట్టుబడి ఉంటానని వనపర్తి నియోజకవర్గానికి పెద్ద జీతగాడిలా పని చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పలువురు తెలంగాణ ఉద్యమకారులను శాలువాలతో సన్మానించి సముచితంగా గౌరవించుకున్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర్ల చందర్,వనపర్తి నియోజకవర్గ సమన్వయ కర్త లక్కాకుల సతీష్, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి,ఉద్యమకారులు యోగానంద రెడ్డి, విష్ణువర్ధన్ గౌడ్,మహమ్మద్ లతీఫ్,రాజశేఖర్ రెడ్డి,మన్సూర్ ఆలీ,చీర్ల సత్యం సాగర్, ఎండి కాజా,కూరగాయల రవి, ఏఆర్ గౌడ్,దేవన్న నాయుడుతో పాటు పలువురు ఉద్యమ కారులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ కడియం కావ్య

**`హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని హన్మకొండలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించాయి. రాష్ట్ర మంత్రివర్యులు కొండ సురేఖతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఓ మైలురాయిగా నిలుస్తుందని నేతలు అభిప్రాయపడ్డారు. కార్యక్రమం పూర్తి ప్రభుత్వ ఆభిరుచి, సాంస్కృతిక ప్రదర్శనల మధ్య ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే, ఇంచార్జ్ అదనపు కలెక్టర్లు వైవి గణేష్, మేన శ్రీను తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ అవతరణ దినోత్సవ సందర్భముగా తీరంగ ర్యాలీ

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

భారతీయ జనతా పార్టీ రఘునాథ పాలెం మండల కేంద్రంలో తెలంగాణ అవతరణ దినోత్సవ సందర్భముగా జాతీయ జెండాను ఎగరేసిన రఘునాథ పాలెం మండల అధ్యక్షులు గుత్తా వంశీ మాట్లాడారు . ఎన్నో బలిదానాలు , త్యాగాలు చేయడం వలన ప్రజలకి తెలంగాణ సిదించింది అని యువతకు ఉపాధి అవకాశాలు తెలంగాణలో ఇవ్వాలని కోరడం జరిగింది . తదనంతరము తీరంగ ర్యాలీగా పిల్లలు , యువత , మహిళలు అందరు పాల్గొని భారత మాతకు జై అంటూ నినాదాలు చేస్తూ అమర వీర సైనికులను స్మరించుకున్నారు



. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఏర్జాల రాంబాబు , సీనియర్ నాయకుల కేటినేని రవి , పోలూరి నాగేశ్వరావు , కొర్ల బొడుతండ బూత్ అధ్యక్షులు బనోత్ రమేష్ ,హారతండా అలు , రెమళ్ల యశ్వంత్ , మర్రి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .



# పలు దశ దిన కర్మ కార్యక్రమాలో పాల్గొన్న భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

సోమవారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధి లోని వరంగల్ క్రాస్ రోడ్ మరియు ఎదులాపురం లలో ఆడెపు.చిట్టెమ్మ మరియు బద్దల.శిరీష దశ దిన కర్మ కార్యక్రమాల్లో పాల్గొని వారి చిత్రపటాలకు పూలు వేసి ఘన నివాలులు అర్పించి వారి ఆత్మలకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్‌నాయక్. ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, ఏపూరి.ఉపేందర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక






# తిరుమలయపాలెం మండలంలో మంత్రి పొంగులేటి పర్యటన

- **పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తిరుమలాయపాలెం మండలంలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా రఘునాథపాలెం గ్రామంలో బీటీ రోడ్డు, సీసీ రోడ్డు, సైడ్ డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రాజారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన మద్ది ఉపేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. గోల్ తండా, దమ్మాయిగూడెం గ్రామాల్లో బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గోపాలపురంలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి నల్లమల ప్రతాప్ భార్య చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. కొక్కిరేణి గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి, సీసీ రోడ్డు, బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఆవశ్యకతను ప్రజలకు వివరించారు.

# మద్ది ఉపేందర్ రెడ్డి కుటుంబానికి మంత్రి పొంగులేటి పరామర్శ

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

రాజారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్ది ఉపేందర్ రెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఉపేందర్ రెడ్డి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తీవ్రంగా కృషిచేశారని , నియోజకవర్గంలో తన గెలుపునకు శ్రమించారని గుర్తుచేసుకున్నారు.






# రాష్ట్రంలోనే నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలుపుతా

- **దశాబ్దాల కల తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం**
- **కాంగ్రెస్ పేదల ప్రభుత్వం**
- **నియోజకవర్గ అభివృద్ధే నా ఎజెండా**
- **నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తా**

**స్టేషన్ ఘనపూర్,తెలంగాణ ముచ్చట్లు:**

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని శివునిపల్లి గ్రామంలోని సిరిపురం గార్డెన్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాయి. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ, దశాబ్దాల కల అయిన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధన అనంతరం ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా పాలనను కొనసాగిస్తోందని తెలిపారు.

రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, ఒక్కొక్క ఇంటికి ఐదు లక్షల చొప్పున సుమారు 175 కోట్ల వ్యయం జరిగిందన్నారు. ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వకుండా, పారదర్శకంగా లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేస్తున్నామని స్పష్టం చేశారు. లంచం ఇచ్చి ఇల్లు పొందినవారి దరఖాస్తులను రద్దు చేస్తామని హెచ్చరించారు.

ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలను అందించారు. అనంతరం గ్రామీణ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు రూ. 8.40 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కులను, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 39 మంది రైతులకు విత్తనాలను అందజేశారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఉచిత సన్నబియ్యం అందిస్తుండటం, దేశంలో ఎక్కడా లేని విధంగా రూ. 21 వేల కోట్ల రుణమాఫీ చేయడం, సన్నాలు పండించే రైతులకు క్వింటాలుకు రూ. 500 బోనస్, 'రైతు భరోసా', మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి ఇప్పటికే రూ. 800 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. 100 పడకల ఆసుపత్రి, 26 కోట్లతో రెవెన్యూ డివిజన్ ఆఫీస్, 50 కోట్లతో సిసి రోడ్లు, 8 కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణం, ఘనపూర్ మున్సిపాలిటీగా ఏర్పాటయ్యిందని వివరించారు. గత ప్రభుత్వంలో అధికారులు అధికారాన్ని అడ్డుపెట్టుకొని వేల ఎకరాల భూములు కబ్జా చేసి, వేల కోట్ల రూపాయల సంపాదనకు పాల్పడ్డారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా పని చేస్తోందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని, నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పని చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, ఆర్డీఓ వెంకన్న, డీఆర్‌డీఓ వసంత, డిపీఓ స్వరూప, మున్సిపల్ కమిషనర్ రవీందర్, మహిళా శిశు సంక్షేమ అధికారి ఫ్లోరెన్స్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాంబాబు, చిల్పూర్ గుట్ట చైర్మన్ శ్రీధర్, మార్కెట్ వైస్ చైర్మన్ ఐలయ్య, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# చెట్టుకు ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య

**వనపర్తి,తెలంగాణ ముచ్చట్లు:**

చెట్టుకు ఉరి వేసుకుని ప్రవీణ్ అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పెద్దమందడీ మండలం మద్దిగట్ల గ్రామంలో చోటుచేసుకుంది. మద్దిగట్ల గ్రామానికి చెందిన పుట్టమోని ప్రవీణ్ (35) అనే యువకుడు సోమవారం చింత చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం ప్రతి రోజు తాగుడుకు బానిసై ఆర్థిక ఇబ్బందులతో క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు అని తెలిపారు.మృతినికి భార్య,ఇద్దరు ఆడ పిల్లలు, ఒక మగ పిల్లవాడు ఉన్నారురూ. ఘటన స్థలానికి స్థానిక ఎస్సై శివకుమార్ చేరుకొని మృత దేహాన్ని కిందకు దింపి కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టర్ నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

# ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడాలి

- **టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి**
- **ఖమ్మం ప్రెస్ క్లబ్లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు**
- **జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడాలని టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం తెలంగాణ రాష్ట్ర 12వ అవతరణ దినోత్సవం వేడుకలను జర్నలిస్టులు సోమవారం ఘనంగా నిర్వహించారు. టీయూడబ్ల్యూజే ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు చిర్రా రవి మాట్లాడుతూ... 1969 నుండి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన అమరవీరుల త్యాగం, జర్నలిస్టులు, ప్రజా సంఘాలు, కోట్లాది ప్రజల పోరాట ఫలితంగానే ఈ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశ పెడుతున్నారు. కానీ దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న జర్నలిస్టుల చిరకాల వాంచ ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించి వారి సంక్షేమానికి పాటుపడాలని కోరారు. తెలంగాణలో అసమానతలు లేని పరిపాలన కోసం జర్నలిస్టులు ప్రశ్నించే గొంతుకగా ఉండాలని సూచించారు. అనంతరం జర్నలిస్టులందరూ తెలంగాణ అమరవీరుల స్తూపం వరకు ర్యాలీ వెళ్లి అమరవీరులకు జోహార్లు తెలియజేస్తూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు టీఎస్ చక్రవర్తి, ప్రెస్ క్లబ్ కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, పొన్నెబోయిన పానకాలరావు, నారని సాయి, పులి శ్రీనివాసరావు, నల్లమోతు శ్రీనివాస్, గిరి, వెంకట కృష్ణారావు, రవీందర్, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, పెంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.






# అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం!

- **తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే**
- **ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి**

**సత్తుపల్లి, ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు:**

కల్లూరు మండలం:అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అందుకు తెలంగాణ ప్రజలంతా సోనియా గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉండాలని కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి అన్నారు.కల్లూరు వ్యవసాయ మార్కెట్ లో గ్రేడ్ వన్ కార్యదర్శి గుండగోని సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ సభలో పాల్గొని, జాతీయ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం ఎందరో విద్యార్థులు, యువకులు ప్రాణాలు అర్పించారని, వారి ప్రాణం త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని కొట్లాడి తెలంగాణ సాధించామని మలిదశ ఉద్యమంలో విద్యార్థుల మరణాలు చూసిచలించిన సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. విద్యార్థుల ఉద్యమం వల్లే తెలంగాణ వచ్చిందని, ఈ ఉద్యమాల్లో ఎందరో బిడ్డలు తమ ప్రాణాలను అర్పించారని,వారి త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అలాంటి అమరవీరులకు తెలంగాణ జాతి యావత్తు రుణపడి ఉండాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యంబాబు, భాగం ప్రభాకర్ చౌదరి, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆళ్ళకుంట నరసింహారావు, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్, ఏఎంసీ డైరెక్టర్ లింగనబోయిన పుల్లారావు, దారా రంగా, దామాల సురేష్ బాబు,బైర్ల కాంతారావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు దామాల రాజు, ఉబ్బన శ్రీనివాసరావు,ఎనుముల రాము,తోట సుబ్బారావు, పసుపులేటి శ్రీనివాసరావు, ఉస్మాన్,ఖాలీద్, ఎస్ కె బాజి,పొన్నూరు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





# క్రైస్తవుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

- **వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

హనుమకొండలోని సెంటినరీ బాప్టిస్టు చర్చిలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ క్రైస్తవ సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన కృతజ్ఞత అభినందన సభకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కే.ఆర్. నాగరాజులతో కలిసి ఆమె ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం సబ్బండ వర్గాల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకొని పని చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం క్రైస్తవ సమాజం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. పాత కాలంలో ఒక మనిషికి మరణించిన తర్వాత పూడ్చిపెట్టే స్థలం కూడా దొరకని దురదృష్టకర పరిస్థితులు ఉన్నాయని, అలాంటి పరిస్థితుల నుంచి ఇప్పుడు విముక్తి లభించిందన్నారు. క్రైస్తవుల కోసం మూడెకరాల గ్రేవ్ యార్డు స్థలాన్ని ప్రభుత్వం కేటాయించిందని వివరించారు.

భారతదేశాన్ని బీజేపీ అణిచివేతకు గురిచేస్తోందని విమర్శించిన ఎంపీ, మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను ప్రపంచానికి తెలియకుండా బీజేపీ కప్పిపెడుతోందని మండిపడ్డారు. బీజేపీ మత సాహిష్ణుతను ధ్వంసం చేస్తున్న చర్యలకు వ్యతిరేకంగా క్రైస్తవులు ఒకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. సెక్యులర్ భావజాలానికి చిహ్నంగా నిలిచిన కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలవాలని, రానున్న రోజుల్లో గెలిపించాలని కోరారు.

గ్రేవ్ యార్డ్ ఏర్పాటుకు శ్రమించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేయాలని సభలో ఆమె పేర్కొన్నారు. అలాగే, గ్రేవ్ యార్డ్ అభివృద్ధి కోసం తన ఎంపీ లాడ్స్ నిధుల నుంచి సెంట్రల్ లైటింగ్, గార్డెనింగ్, ఇతర మౌలిక సదుపాయాల కోసం నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. క్రైస్తవుల సంక్షేమం కోసం అన్నివేళలా అండగా ఉంటానని, అన్ని విధాలుగా కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో క్రైస్తవ సంఘ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# జోగు గోపిపై దాడిని ఖండించిన బీఆర్ఎస్ శ్రేణులు

- **అక్రమ కేసులు పెడితే అమెరికా పంపుతామన్న శ్రేణులు**

**పాలకుర్తి,తెలంగాణ ముచ్చట్లు:**

పాలకుర్తి నియోజకవర్గంలోని బొమ్మెర గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జోగు గోపిపై జరిగిన దాడిని పార్టీ శ్రేణులు తీవ్రంగా ఖండించాయి. తెలంగాణ తల్లి విగ్రహ వివాదం నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులపై ఆరోపణలు వెల్లువెత్తాయి. దాడిలో గాయపడిన జోగు గోపి ప్రస్తుతం ఆసుపత్రి చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.

బీఆర్ఎస్ శ్రేణులు ఆయనను పరామర్శించేందుకు వెళ్లి ధైర్యం చెప్పారు. "ప్రజల ఓట్లతో గెలిచి వారిపై అక్రమ కేసులు పెడితే చూస్తూ ఊరుకోం. అధికారం ఉందని అహంకారం చేస్తే ప్రజలే గుణపాఠం చెబుతారు," అని వారు హెచ్చరించారు.



అవసరమైతే అమెరికాకూ పంపగలమని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ ఓట్లతో అధికారంలోకి వచ్చినవారే ఇప్పుడు వారిపైనే అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు.

ఈ ఘటనపై మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పలువురు పార్టీ నాయకులు జోగు గోపిని పరామర్శించారు. వారు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతుగా ఉన్నదని భరోసా ఇచ్చారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్, పల్ల సుందర్ రామిరెడ్డి, మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు పసునూరి నవీన్, దేవరుప్పుల మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, నాయకులు కొల్లూరు సోమయ్య, కూతాటి నర్సింహ, గడ్డం రాజు, మహేందర్ నాయక్, వడ్లకొండ వినయ్, దేశగాని సతీష్, అష్రఫ్ పాషా, గుండె రమేష్, రాజేష్ నాయక్, మెడ విద్యాసాగర్, సురేష్ నాయక్, భరత్, అరుణ్, ప్రవీణ్, దయాకర్, కాడబోయిన యాదగిరి, యాన్నకూస యాకయ్య, జిట్టబోయిన కొమురెల్లి, జంపాల రాజు, శ్రావణ్, బొంకూరి యాకయ్య, వంగాల గణేష్, బొంకూరి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# పేదల సంక్షేమం, ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా ప్రజా పాలన



- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- 9 వేల 326 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- మా పాప - మా ఇంటి మణీ దీపం కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ కు అభినందన
- రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న డిప్యూటీ సీఎం



**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

పేదల సంక్షేమం, ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా ప్రజా పాలన అందిస్తున్నామని డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

సోమవారం ఖమ్మంలో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉదయం ముఖ్య అతిథి అమర వీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో పోలీసు గౌరవవందనం స్వీకరించి జాతీయ పతాకావిష్కరణ చేసి తన సందేశాన్ని ప్రజలకు తెలియజేశారు.

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని, భారత దేశంలోనే, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందనీ, పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచ స్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరి పాలన లక్ష్యాలుగా తెలంగాణ రైజింగ్ 2047 విజన్ పాలసీ రూపొందించామన్నారు. ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను సిద్ధం చేసిందని అన్నారు.

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ను ప్రక్షాళన చేసి, గ్రూప్ పరీక్షలు విజయ వంతంగా నిర్వహించామని, నిరుద్యోగ యువతకు భవిష్యత్తుపై ఆశలను కల్పిస్తూ ఏడాది కాలంలోనే 55 వేలకు పైగా ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేసి నియామక పత్రాలను అందజేశామని తెలిపారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన పర్యావరణహిత ఇంధనాన్ని అందుబాటులో ఉంచాలనే ఉద్దేశంతో ప్రభుత్వం తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 ను రూపొందించిందని, ఇందులో భాగంగా 2030 నాటికి 20 వేల మెగావాట్ల సామర్థ్యం కలిగిన పునరుత్పాదక ఇంధన వనరుల ఆధారిత విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుందనీ, ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టి మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందనీ, దీని ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు మహిళలకు 167 కోట్ల 89 లక్షల రూపాయలు ఆదా అయ్యాయని అన్నారు.

నానాటికి పెరుగుతున్న గ్యాస్ సిలిండర్ ధరల భారం మహిళలపై పడకుండా గ్యాస్ సిలిండర్ ను సబ్సిడీ పై 500 రూపాయలకే ప్రజా ప్రభుత్వం సరఫరా చేస్తున్నదనీ, ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 2 లక్షల 42 వేల 146 కుటుంబాలకు గ్యాస్ సిలిండర్లను సబ్సిడిపై సరఫరా చేసి సంబంధిత లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలలో 26 కోట్ల 30 లక్షల రూపాయలు సబ్సిడీ సొమ్ము జమ చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు.

గృహ జ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల లోబడి విద్యుత్ వినియోగిస్తున్న ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తున్నదని, జిల్లాలో 130 కోట్ల 18 లక్షల రూపాయల సబ్సిడీ చెల్లించి 2 లక్షల 43 వేల 647 కుటుంబాలు లబ్ది పొందినట్లు తెలిపారు.

నిరుపేదలకు ప్రభుత్వం సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశ పెట్టిందని, ఖమ్మం జిల్లాలో 9 వేల 326 మంది లబ్దిదారులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేసిందని, ఇంటి నిర్మాణ పురోగతి ప్రకారం నాలుగు దశలలో గ్రీన్ ఛానల్ ద్వారా ప్రభుత్వం లబ్ధిదారులకు నేరుగా 5 లక్షల రూపాయలు జమ చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు.

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మన జిల్లాలో మహిళా మార్ట్, క్యాంటీన్, 64 స్త్రీ టీ షాపులు ఏర్పాటు చేశామని, 379 లక్షల 43 వేల రూపాయలతో 613 క్యాటిల్ షెడ్లు, 57 లక్షల 13 వేల రూపాయలతో 28 పౌల్ట్రీ షెడ్లు పూర్తి చేశామని అన్నారు.

మధిర నియోజకవర్గంలో మహిళల ఆర్థిక సాధికారతను పెంచేందుకు ఇందిరామహిళా డెయిరీ ప్రాజెక్ట్ చేపట్టామన్నారు. ఇందులో భాగంగా 21 వేల మంది స్వయం సహాయక సంఘ సభ్యులకు రెండు పాడి గేదెలను ఇచ్చి, వారి నుండి పాలు సేకరించి, డెయిరీ ద్వారా ఆ పాలను విక్రయించడం జరుగుతుందని, ఇందిరా మహిళా డెయిరీ ద్వారా వచ్చే లాభాలు కూడా సంఘ సభ్యులకు జమ చేస్తామని అన్నారు.

రైతు సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత కల్పించిందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఖమ్మం జిల్లాలో లక్షా 31 వేల 760 మంది రైతులకు సంబంధించి రెండు లక్షల రూపాయల వరకు మొత్తం 912 కోట్ల 10 లక్షల రూపాయల రుణ మాఫీ చేసామని అన్నారు.

పెట్టుబడి సహాయాన్ని 12 వేల రూపాయలకు పెంచి ఖమ్మం జిల్లాలో 2 లక్షల 89 వేల 31 మంది రైతుల ఖాతాలో 259 కోట్ల 74 లక్షల రూపాయలను రైతు భరోసా నిధులు జమ చేసామని డిప్యూటీ సీఎం అన్నారు.

అకాల వర్షాలకు పంట నష్టపోయిన 28 వేల 407 ఎకరాలకు పది వేల రూపాయల చొప్పున పరిహారం జమ చేయడం జరిగిందని అన్నారు. యాసంగి సీజన్ లో 32 వేల 102 మంది రైతుల వద్ద నుండి 21 లక్షల 66 వేల క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేసి, 48 గంటలలోగా చెల్లింపులు చేసామని తెలిపారు.

సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తున్నదని, జిల్లాలో 47 వేల 494 మంది రైతులకు 136 కోట్ల 33 లక్షల రూపాయల బోనస్ అందించామని తెలిపారు. జిల్లాలో ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్న 2118 మంది రైతులకు 21 కోట్ల సబ్సిడీతో 7801 ఎకరాలలో డ్రిప్ సౌకర్యం కల్పించామని అన్నారు.

ఖమ్మం నగర కార్పొరేషన్ పరిధిలో 229 కోట్లతో చేపట్టిన త్రాగునీటి సరఫరా పనులు తుది దశలో ఉన్నాయని, వైరా పట్టణంలో దాదాపు 28 కోట్లు, మధిర పట్టణంలో 17 కోట్లతో త్రాగునీటి పనులు చేపట్టామని, మధిర పట్టణంలో 128 కోట్ల అంచనాతో చేపట్టిన భూగర్భ త్రాగునీటి సరఫరా పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు.

రాజీవ్ ఆరోగ్య శ్రీ కవరేజిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచి 163 కొత్త వ్యాధులను ఆరోగ్య శ్రీ పరిధిలోకి తెచ్చామని, జిల్లాలో 25 వేల 230 మంది రోగులకు 61 కోట్ల 86 లక్షల రూపాయల విలువ గల శస్త్ర చికిత్సలను ఆరోగ్యశ్రీ పథకం క్రింద ఉచితంగా నిర్వహించామని, 130 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవనాల నిర్మాణం జరుగుతుందని, ప్రభుత్వ ఆసుపత్రులలో మొత్తం 2 వేల 272 ప్రసవాలు విజయ వంతంగా నిర్వహించామని, 23 కోట్ల నిధులతో 50 పడకల ఐసియు వార్డ్ నిర్మాణం జరుగుతుందని తెలిపారు.

భావితరాల మెరుగైన భవిష్యత్తుకు మంచి విద్యే పునాదనీ, జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 21 కోట్ల 51 లక్షలు ఖర్చు చేసి 955 పాఠశాలల్లో అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు. వుయ్ కెన్ లెర్న్ అనే వినూత్న కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆంగ్లం పెంపుకు కృషి చేశామని, గత సంవత్సరం 34 ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని రాబోయే సంవత్సరంలో అన్ని ప్రభుత్వం స్కూళ్లలో చేపట్టనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. మధిర ప్రాంతంలో 4 కోట్ల రూపాయలతో, సిరిపురంలో 5 కోట్ల రూపాయలతో, కూసుమంచి మండలంలో 5 కోట్ల 50 లక్షల రూపాయలతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన భవన నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు.

అంతర్జాతీయ స్థాయిలో సౌకర్యాలను కల్పిస్తూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల కోసం సమీకృత రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలను మధిర నియోజకవర్గంలోని బోనకల్ మండలం లక్ష్మీపురంలో, ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాథ పాలెంలో, పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లలో నిర్మిస్తున్నామని తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ, బీసి లకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్మెంట్ క్రింద ప్రస్తుతం సంవత్సరం జిల్లాలోని 8 వేల 280 మంది ఎస్సీ విద్యార్థులకు 20 కోట్ల రూపాయలు, 17 వేల 177 మంది బీసీ, ఈబీసీ విద్యార్థులకు 52 కోట్ల 18 లక్షలకు పైగా నిధులను విడుదల చేశామని అన్నారు.

ఇందిరా సౌర గిరి జల వికాస పథకం క్రింద 12 వేల 600 కోట్ల రూపాయల ఖర్చుతో 6 లక్షల 3 వేల ఎకరాల్లో 2 లక్షల మంది గిరిజన రైతులకు చెందిన భూముల్లో బోర్, సౌర పలకలు అమర్చడం, డ్రిప్ ఇరిగేషన్ ఇతర సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.

మోడల్ సోలార్ విలేజెస్ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లాలోని బోనకల్ గ్రామాన్ని సౌర మోడల్ గ్రామాలుగా రూపొందిస్తామని, ప్రధానమంత్రి కుసుమ్ ఏ పథకంలో భాగంగా రాష్ట్రంలో 1500 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సౌర ప్లాంట్లను రైతులకు చెందిన భూముల్లో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

గత యాసంగి పంట ఎండిపోకుండా సీతారామ ప్రాజెక్టు లు ప్రజా ప్రభుత్వం 100 కోట్ల రూపాయలతో నిర్మించిన రాజీవ్ కెనాల్ ను వినియోగించి లక్షా 25 వేల ఎకరాలను స్థిరీకరణ చేశామని, సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా పాలేరు లింక్, సత్తుపల్లి యాతాలకుంట ట్రంక్ కెనాల్ పనులు వేగవంతంగా పూర్తి చేస్తున్నామని అన్నారు.

రఘునాథపాలెం మండలంలో రైతులకు సాగునీరు అందించేందుకు ప్రత్యేకంగా మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని ప్రతిపాదించి రికార్డు సమయంలో పూర్తి చేసి, చెరువులను నింపి ఆయకట్టు స్థిరీకరణ సాధించామని అన్నారు. మున్నేరు నది నుండి పాలేర్ లింక్ కెనాల్ వరకు 102 కోట్ల 92 లక్షల అంచనా వ్యయంతో లింక్ కెనాల్ నిర్మాణానికి టెండర్లు పిలిచినట్లు తెలిపారు. ఖమ్మం నగరాన్ని వరదల నుండి కాపాడడానికి మున్నేరు నది కిరువైపులా ప్రొటెక్షన్ వాల్ నిర్మాణానికి 525 కోట్ల 36 లక్షలతో చేపట్టగా, పనులు వేగంగా జరుపుతున్నట్లు తెలిపారు.

ఖమ్మం జిల్లాలో నూతనంగా 5 వేల 298 కుటుంబాలకు రేషన్ కార్డ్ లు జారీ చేశామని అన్నారు. ఉగాది పర్వదినం నుండి ఖమ్మం జిల్లాలో తెల్ల రేషన్ కార్డులు ఉన్న 3 లక్షల 84 వేల 734 కుటుంబాలకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున నెలకు 66 లక్షల 64 వేల 572 కిలోల సన్న బియ్యాన్ని 748 చౌక ధరల దుకాణాల ద్వారా సరఫరా చేస్తున్నామని అన్నారు.

భూ వివాదాలకు తావు లేకుండా, భూ యాజమాన్య హక్కులు పూర్తిగా పరి రక్షించడానికి ప్రభుత్వం ఒక చారిత్రాత్మక సంస్కరణగా భూ భారతి చట్టాన్ని ఏప్రిల్ 14, 2025న ప్రవేశ పెట్టిందని, మన ఖమ్మం జిల్లాలో నేలకొండపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో రైతుల నుండి 3 వేల 224 దరఖాస్తులను స్వీకరించి, ప్రత్యేక టీముల ద్వారా ప్రతి దరఖాస్తును పరిశీలించి, అర్హత కలిగిన దరఖాస్తుదారులందరి సమస్యలు పరిష్కరించినట్లు తెలిపారు.

మధిర నియోజకవర్గంలోని బోనకల్ మండలాన్ని రెండవ పైలట్ మండలంగా ఎంపిక చేసి, రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, జూన్ 3 అంటే రేపటి నుండి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, రైతులందరి సమస్యలు పరిష్కరించుటకు ఆదేశాలు జారీ చేసామని తెలిపారు.

అమ్మాయి పుట్టడం అదృష్టమనే భావన కలగాలని, జిల్లా కలెక్టర్ “మా పాప మా ఇంటి మణిదీపం” అనే కార్యక్రమం చేపట్టి ఆడపిల్ల పుట్టిన ఇంటికి కలెక్టర్, జిల్లా స్థాయి అధికారులు వెళ్లి, వారికి శుభాకాంక్షలు తెలిపి, స్వీట్లు పండ్లు ఇచ్చి, వారిని సన్మానించి, ఆడపిల్ల ఔన్నత్యం తెలుపుతూ మంచి సందేశం ఇవ్వడం జరుగుతున్నదని, ఈ కార్యక్రమం పట్ల ప్రజల్లో మంచి స్పందన రావడంతో పాటు, అమ్మాయిని అబ్బాయిలతో సమానంగా పెంచాలనే భావన ప్రతి తల్లిదండ్రుల్లో కలుగుతుందని, మంచి కార్యక్రమం చేపట్టిన జిల్లా కలెక్టర్ ని డిప్యూటీ సీఎం ప్రత్యేకంగా అభినందించారు.

కళ్యాణ్ లక్ష్మి , షాదీ ముబారక్ పథకాల క్రింద ఆడపిల్ల వివాహాల నిమిత్తం ప్రభుత్వం గత సంవత్సరంలో 5 వేల 72 మంది లబ్ధిదారులకు 50 కోట్ల 77 లక్షల 88 వేల 352 రూపాయలు పంపిణీ చేసిందని అన్నారు.

కోదాడఖమ్మం నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణం 1583 కోట్లతో పూర్తి చేసుకున్నామని, ఖమ్మందేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ నాలుగు వరుసల జాతీయ రహదారి పనులు నాలుగు ప్యాకేజీల్లో 2925 కోట్లతో పనులు 90 శాతానికి పైగా పూర్తయినట్లు తెలిపారు. ఖమ్మం పట్టణ ముఖ ద్వారమున ఉన్న మున్నేరు నదిపై 180 కోట్లతో తీగల వంతెన నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు.

జిల్లాలోనీ ఖిలా రోప్ వే, పాలేరు లేక్ పార్క్, నేలకొండపల్లి బౌద్ధ స్తూపం, ఇతర పర్యాటక ప్రాంతాల అభివృద్ధికీ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

అనంతరం ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలు త్యాగం చేసిన అమర వీరుల కుటుంబ సభ్యులను డిప్యూటీ సీఎం సన్మానించారు.

దేశ భక్తి గేయాలపై చిన్నారులు ప్రదర్శించిన ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నాయి.

వివిధ శాఖల ద్వారా అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమం ప్రతిబింబించేలా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, పౌర సరఫరాలు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ శాఖల, గృహ నిర్మాణం, రవాణ, అటవీ శాఖలకు సంబంధించిన శకటాలను ప్రదర్శించారు.

రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకల సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో వ్యవసాయ, ఉద్యానవన, వైద్య ఆరోగ్య, గ్రామీణ అభివృద్ధి, అటవీ, విద్యుత్, మైనార్టీ శాఖల ద్వారా స్టాల్స్ ఏర్పాటు చేసారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సిపి సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు,నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జెడ్పీ సి.ఈ.ఓ. దీక్షా రైనా, డి.ఆర్.ఓ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, ఖమ్మం ఆర్డీఓ. నరసింహా రావు, సంబంధిత అధికారులు, తెలంగాణ అమరవీరుల కుటుంబాల సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

---



## ఖిల్లా ఘనపూర్ మండల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులుగా గాండ్ల నరేందర్

- నరేందర్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు సాయి చరణ్ రెడ్డి

**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**

జిల్లా ఘనపూర్ మండల పట్టణ అధ్యక్షులుగా గాండ్ల నరేందర్ ను కాంగ్రెస్ నాయకులు సోమవారం ఏకీగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఏకగ్రీవంగా ఎన్నికైన గాండ్ల నరేందర్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయి చరణ్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన గాండ్ల నరేందర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి పార్టీ ఖిల్లా ఘనపూర్ మండల పట్టణ అధ్యక్షులుగా నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డికి, సాయి చరణ్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాటుపడతానని,కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

---

## ఎకో టూరిజం అభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు...

- రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు
- సఫారీ వాహనాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధి కి ప్రభుత్వం ప్రణాళికాబద్ధ చర్యలు చేపడుతున్నట్లు డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. పులిగుండాల ఎకో టూరిజం కోసం సఫారీ వాహనాన్ని సోమవారం పెరేడ్ గ్రౌండ్ వద్ద రాష్ట్ర డిప్యూటీ సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, పులిగుండాల వద్ద ఎకో టూరిజం అభివృద్ధి కార్యక్రమం లో భాగంగా నూతన సఫారీ వాహనాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణతో పాటు పర్యాటక వృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. పులిగుండాల వంటి ప్రాంతాలను ఎకో టూరిజం హబ్‌లుగా అభివృద్ధి చేయడం వల్ల, ప్రాకృతిక సంపదను పరిగణనలోకి తీసుకుంటూ, అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ సఫారీ వాహనాల ద్వారా సందర్శకులకు అరణ్యంలోని వన్యప్రాణులను సురక్షితంగా దగ్గర నుండి వీక్షించే అవకాశం కలుగుతుందని, ఇది పర్యాటక వృద్ధికి తోడ్పడటమే కాకుండా, స్థానికులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అటవీ శాఖ అధికారులు టాస్క్ ఫోర్స్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

---



## ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

- ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారి నరసింహా రావు

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారి జి. నరసింహా రావు అన్నారు.

సోమవారం సాయంత్రం ఖమ్మం రూరల్ మండలంలోని టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పాలేరు నియోజకవర్గ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. పాలేరు నియోజకవర్గం వారిగా ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఆర్డిఓ తెలియజేశారు.

ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారి నరసింహా రావు మాట్లాడుతూ ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా సంక్షేమ పథకాలు చేరుతాయని, సంక్షేమ పథకాలను ఖమ్మం జిల్లాలో పూర్తి పారదర్శకంగా అమలు చేస్తున్నామని ఆర్డివో తెలిపారు. అంతకుముందు కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు నిర్వహించిన కళా ప్రదర్శన వీక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, తహశీల్దార్లు రాంప్రసాద్, వెంకటేశ్వర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక







# ఆర్థిక భారాన్ని మోస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నాం

## రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

గత పాలకులు రాష్ట్రంపై మోపిన ఆర్థిక భారాన్ని మోస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

సోమవారం సాయంత్రం నగరంలోని స్థానిక శ్రీభక్త రామదాసు కళాక్షేత్రం నందు నిర్వహించిన ఖమ్మం నియోజకవర్గ స్థాయి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల కార్యక్రమాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ప్రజాప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వీడియో రూపంలో ప్రదర్శించారు. ఖమ్మం నియోజకవర్గం వార్షిక నివేదికను తెలియజేశారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పోలీస్ కుటుంబంలో నుంచి వచ్చినప్పటికీ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రైతులు, మహిళలు, ప్రజల అవసరాల పట్ల సానుకూలంగా వ్యవహరిస్తూ, సామాన్యుడిగా వెళ్లి ప్రజలలో కలిసి పోతున్నారని, ప్రభుత్వ పథకాలను ఏ రకంగా అమలు చేస్తే జిల్లా ప్రజలకు మేలు చేయవచ్చు అని ఆలోచించి మానవతా కోణంతో నిర్ణయాలను జిల్లా కలెక్టర్ తీసుకుంటున్నారని, సంవత్సర కాలంలో ప్రజలలో కలెక్టర్ గా మంచి పేరు సంపాదించారని ప్రశంసించారు.

ఖమ్మం నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమ పథకాల ఫలాలపై రూపొందించిన నివేదిక ప్రతి ఒక్కరికి చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గత ప్రభుత్వ పథకాలను కొనసాగిస్తూనే ప్రజల ఆకాంక్షల మేరకు నూతన పథకాలను మహిళలు, రైతులు, యువకులు కేంద్రంగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. గత పాలకుల నుంచి వచ్చిన ఆర్థిక భారాన్ని మోస్తూ ప్రజల ఆకాంక్షల మేరకు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుదారులకు 10 వేల కోట్లతో సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. ఒక సంవత్సర కాలంలో రైతులకు 35 వేల కోట్ల పైగా నిధులు నేరుగా అందించామని అన్నారు. నార్లు వేసే కంటే ముందే రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ అవుతాయని మంత్రి తెలిపారు.

ప్రభుత్వం ప్రస్తుతం రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు, ఇతర ఎరువులు రైతులకు సబ్సిడీతో అందిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి కోసం రాష్ట్రంలో సంవత్సరానికి ప్రభుత్వం 40 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వీటిని సక్రమంగా వినియోగించుకునేలా స్థానిక ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని అన్నారు.

నిరు పేదలకు ఇచ్చే నిధులు వృథా కావద్దని అన్నారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం పాలన సాగిస్తోందని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం త్వరగా పూర్తి చేసి రైతులకు నీరు అందిస్తామని, జాతీయ రహదారుల నిర్మాణం ప్రణాళిక ప్రకారం పూర్తి చేస్తామని అన్నారు.

స్థానిక ప్రజాప్రతినిధులు వారి డివిజన్/వార్డు పరిధిలో ప్రభుత్వం ద్వారా ఎవరికి ఎటువంటి లబ్ది జరిగిందో వివరాలు సేకరించాలని అన్నారు. పేద ప్రజలు మనపై పెట్టుకున్న విశ్వాసం నెలకొల్పేలా మన పాలన సాగాలని మంత్రి తెలిపారు.

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ అమ్మాయి పుడితే పండగ వాతావరణం ఉండాలనే లక్ష్యంతో మా పాప మా ఇంటి మణి దీపం కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లాలో గత 12 వారాలుగా విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా అధికారులు ఆడపిల్ల పుట్టిన ఇంటికి వెళ్ళి స్వీట్ బాక్స్ అందించి తల్లి దండ్రులను సన్మానించడం ద్వారా అమ్మాయి పుట్టడం ఒక అదృష్టం అనే భావన వ్యాప్తి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద అనేక వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, స్త్రీ టీ స్టాల్, షీ రాక్స్ సెంటర్, క్యాంటీన్ వంటి 4 వేలకు పైగా వ్యాపార యూనిట్ లను మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేశామని అన్నారు. మహిళా సంఘాలు ఉత్పత్తి చేసిన పరికరాలు విక్రయించేందుకు ఖమ్మం మహిళా మార్ట్ ను ఇటీవలే మంత్రి ప్రారంభించారని కలెక్టర్ తెలిపారు.

భూ భారతి చట్టం క్రింద 640 మంది పైగా లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ అందిస్తున్నామని, వీటిలో 300 పైగా మహిళలు ఉన్నారని, ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం సౌకర్యం వల్ల మహిళలు ఉపాధి అవకాశాలు పెరిగాయని అన్నారు. యువతకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ రంగంలో ఉన్న 55 వేలకు పైగా ఖాళీలను మొదటి ఏడాది లోనే భర్తీ చేసిందని కలెక్టర్ తెలిపారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ప్రభుత్వం 200 కోట్ల నిధులతో నిర్మాణ పనులు చేపట్టిందని, ప్రస్తుతం మన జిల్లాలో ఖమ్మం ,పాలేరు, మధిర అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో వీటిని నిర్మాణానికి టెండర్లు పూర్తి చేశామని, అదేవిధంగా సత్తుపల్లి, వైరా నియోజకవర్గంలో యంగ్ ఇండియా సమీకృత స్కూల్స్ త్వరలో టెండర్లు చేపడతామని అన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పేరిట స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా 32 కోట్లతో ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతుల కల్పించే పనులు పూర్తి చేశామని అన్నారు. వుయ్ కెన్ లెర్న్ అనే స్కీం క్రింద 60 పాఠశాలల్లో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సు నేర్పామని, రాబోయే సంవత్సరంలో 200 పాఠశాలలకు దీన్ని విస్తరిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

రికార్డు స్థాయిలో జిల్లాలో వరి సాగు జరిగిందని, 300 కు పైగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు సేకరణ పూర్తి చేశామని, రైతులకు రెండు సీజన్లు కలిపి దాదాపు 150 కోట్లకు పైగా సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లించామని, ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు.

లాభదాయక వ్యవసాయం ప్రోత్సహించేందు కు ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు ప్రోత్సహిస్తుందని, గత 12 నెలల కాలంలో నూతనంగా దాదాపు 30 వేల ఎకరాల రైతులు ఆయిల్ పామ్ సాగు చేసేందుకు డీడీలు చెల్లించారని కలెక్టర్ తెలిపారు. రైతు నేస్తం కార్యక్రమం క్రింద రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆధునిక సాగు పద్ధతులపై శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.

మహిళల ఆరోగ్యాన్ని కాపాడేందుకు పేదల ఇంటికి గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని, గ్యాస్ సిలిండర్ భారం పేదలపై పడకుండా ప్రభుత్వం 500 రూపాయలకే సబ్సిడీతో సరఫరా చేస్తుందని అన్నారు. పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ప్రజల జీవన విధానం మారిపోతుందని, ప్రజలలో ధైర్యం పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ లో ముందస్తుగా 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, రాబోయే రోజుల్లో అర్హులైన అందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు.

ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని, మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం అవ్వాలని వడ్డీ లేని రుణాలు అందిస్తున్నా మని అన్నారు. మహిళ ఆర్థికంగా స్థిర పడితే కుటుంబం బాగుపడుతుందని ఉద్దేశంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రైతులు, యువత అన్ని వర్గాల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మా పాప మా ఇంటి మణి దీపం కార్యక్రమం ద్వారా జిల్లాలో ఆడపిల్ల పుట్టిన తల్లిదండ్రులను జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు వెళ్లి స్వీట్ బాక్స్ అందించి సన్మానిస్తున్నారని, ఇటువంటి మంచి కార్యక్రమం ప్రారంభించిన కలెక్టర్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. జడ్పి సీఈవో దీక్షరైనా మాట్లాడుతూ ప్రజల సుదీర్ఘ పోరాటాల ఫలితంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, ప్రత్యేక రాష్ట్ర సాధనకు అనేక పోరాటాలు జరిగాయని, అమరులు వారి ప్రాణాలను త్యాగం చేశారని ఆమె గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడిన 11 సంవత్సరాల తర్వాత ఐక్యతకు, అభివృద్ధికి చిహ్నంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని అన్నారు. వ్యవసాయం, సాంకేతికత, వైద్యం వంటి అన్ని రంగాలలో తెలంగాణ రాష్ట్రం అద్భుత ప్రగతి సాధించిందని అన్నారు. దేశంలోని ప్రతి అభివృద్ధి ప్రమాణాల్లో తెలంగాణ రాష్ట్రం అత్యున్నత స్థానంలో నిలుస్తుందని ఆమె తెలిపారు.

అంతకుముందు కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు నిర్వహించిన కళా ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నాయి అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు నాణ్యత గల విత్తనాలను పంపిణీ చేశారు. మెప్మా క్రింద 178 మహిళా సంఘాలకు 10 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాల చెక్ ను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా , మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ షఫీ ఉల్లా, డిప్యూటీ సీఈవో నాగపద్మజ, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాజీపేట రైల్వే జంక్షన్ బలోపేతానికి ఫలించిన ఎంపీ కడియం కావ్య కృషి

- ఎంపీ కావ్య విజ్ఞప్తుల పట్ల సాలుకూలంగా స్పందించిన రైల్వే జీఎం
- కాజీపేట రైల్వే ఉద్యోగుల భర్తీకి రైల్వే గ్రీన్ సిగ్నల్
- కాజీపేట రన్నింగ్ డిపో సిబ్బందిని తరలింపు నిలిపివేసిన రైల్వే అధికారులు



**కాజీపేట,తెలంగాణ ముచ్చట్లు:**

కాజీపేట రైల్వే జంక్షన్ ప్రాధాన్యతను కాపాడే దిశగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య చేపట్టిన ప్రయత్నాలు ఫలితాలను ఇవ్వడం ప్రారంభించాయి. జోన్ స్థాయిలో కీలకమైన కాజీపేటలో సిబ్బంది బదిలీలను నిలిపివేయడంతో పాటు ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించారు.

ఇటీవల రైల్వే జోన్ జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌ను కలిసి ఎంపీ కాజీపేట రన్నింగ్ డిపోలో పనిచేస్తున్న సిబ్బందిని ఇతర ప్రాంతాలకు బదిలీ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. అలాగే ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఎంపీ అభ్యర్థనలపై సానుకూలంగా స్పందించిన జీఎం, త్వరలోనే సిబ్బంది నియామకాలకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రైల్వే బస్టాండ్ ఏర్పాటుకు సంబంధించి కూడా ఎంపీ కడియం కావ్య ప్రత్యేక దృష్టి సారించారు. కాజీపేట రైల్వే బస్టాండ్ నిర్మాణానికి అవసరమైన భూమిని రాష్ట్ర ప్రభుత్వం సమాన విలువ గల ప్రత్యామ్నాయ స్థలంగా కేటాయించేందుకు సిద్ధంగా ఉందని ఎంపీ పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రతిపాదనపై రైల్వే అధికారులు అంగీకారాన్ని తెలుపుతే నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభమవుతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు కాజీపేట స్టేషన్‌ను సమగ్రంగా అభివృద్ధి చేయాలన్నదే తాను పాటిస్తున్న ధ్యేయమని ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు. రైల్వే విస్తరణలో భాగంగా ఉద్యోగావకాశాలు పెంపు, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రయాణికుల భద్రత వంటి అంశాలపై నిరంతరం కేంద్రంతో తాను చర్చలు సాగిస్తానని స్పష్టం చేశారు.



# పేదవాడి సొంతింటి కలను నెరవేర్చుతున్న ప్రజా ప్రభుత్వం

**-వరంగల్ ఎంపి కడియం కావ్య**

**పరకాల,తెలంగాణ ముచ్చట్లు:**



పరకాల పట్టణ వ్యవసాయ మార్కెట్ యార్డులో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, "ఇది పేదల ప్రభుత్వమని, ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని" పేర్కొన్నారు. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, పంటల బీమా, రైతు బీమా వంటి పథకాలతో వ్యవసాయాన్ని పండుగలా మలచేందుకు ప్రభుత్వం కట్టుబడిందన్నారు.

పరకాల నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అహర్నిశలూ శ్రమిస్తున్నారని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య, జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో పాటు ఇతర అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, బీఈడబ్ల్యూఎస్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

- దేవరుప్పుల మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు



**దేవరుప్పుల,తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని జనగామ జిల్లా దేవరుప్పుల మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగాయి.

ఈ సందర్భంగా జాతీయ జెండా మరియు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేసి, దేవరుప్పుల మండల ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, బబ్బూరి శ్రీకాంత్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశ్ గౌడ్, ఇతర మండల బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ మరియు సోషల్ మీడియా విభాగాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారుల స్వేచ్ఛ వ్యవహారశైలిపై యువ నాయకుడు ఆవేదన

- షాద్‌నగర్‌లో కొందరు అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణ

**షాద్‌నగర్,తెలంగాణ ముచ్చట్లు:**

ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కొంతమంది అధికారులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, ప్రజలకు నిస్వార్థ సేవలు అందించాల్సిన బాధ్యతను విస్మరిస్తున్నారని షాద్‌నగర్ పట్టణ కాంగ్రెస్ యువ నాయకుడు లింగారెడ్డిగూడెం అశోక్ ఆవేదన వ్యక్తం చేశారు.

పోలీసు, రెవెన్యూ శాఖలలో పనిచేస్తున్న కొంతమంది అధికారుల వ్యవహారశైలి గర్హనీయంగా మారిందని అశోక్ విమర్శించారు. ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాల్లోనూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కార్యకలాపాలపట్ల అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపించిందని పేర్కొన్నారు. "ప్రజాప్రతినిధి స్వేచ్ఛను కొందరు అధికారులు తప్పుగా అర్థం చేసుకుంటున్నారు. అధిక స్వేచ్ఛ వల్లే కొందరు నియంత్రణ తప్పిన తీరు ప్రదర్శిస్తున్నారు. ఇది ప్రభుత్వానికీ, పార్టీకి చెడ్డపేరు తెచ్చేలా మారుతోంది," అని ఆయన వ్యాఖ్యానించారు.



రెవెన్యూ, పోలీస్ శాఖలతో పాటు ఎంపీడీవో బన్సీలాల్ తీరుపైనా అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో సజీవత లేకపోవడమే కాక, అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజల్లో ప్రభుత్వంపై అపోహలు ఏర్పడుతున్నాయని తెలిపారు. ప్రశ్నించని స్వేచ్ఛ పనికిరాదని, అవసరమైతే పై స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. "అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్న ఎమ్మెల్యే శంకర్ అవలంబిస్తున్న పారదర్శక పాలనకు అడ్డుగా మారే ప్రయత్నాలు ఉపేక్షించబోము" అని అశోక్ స్పష్టం చేశారు.





# మా సాయి బోధి వృక్ష ప్లే స్కూల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ పరిధిలో కల్లు మండువా జంక్షన్ సమీపంలో నెలకొల్పిన మా సాయి బోధి వృక్ష ప్లే స్కూల్ను వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి కె.ఆర్. నాగరాజు సోమవారం ప్రారంభించారు.

స్కూల్ యాజమాన్యం ఎమ్మెల్యేను పుష్ప గుచ్ఛంతో స్వాగతించి శాలువా కప్పి సత్కరించింది. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి రిబ్బన్ కట్ చేస్తూ నూతన స్కూల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఒక చిన్నారి ప్రదర్శించిన భరతనాట్యాన్ని తిలకించిన ఎమ్మెల్యే, ఆమెను శాలువాతో సత్కరించి అభినందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆటపాటల ద్వారా విద్యాబోధన చేసే ఈ తరహా ప్లే స్కూల్‌లు చిన్నారుల అభివృద్ధికి దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. సృజనాత్మకత, ఆధునిక బోధనా విధానాలు, నిబద్ధత గల బోధకులు ఈ విద్యాసంస్థల విజయంలో కీలకమని అన్నారు. స్కూల్ నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు, నాయకులు కందుకూరి పూర్ణచందర్, శనిగరపు అనిత, వియ్యాల సునీత, భూక్య విజయ్, మహేంద్రనాథ్, రవీందర్ రెడ్డి, లావుడ్య శ్రీను నాయక్, ఊర శ్రీనివాస్, ఇమ్మడి సురేందర్, పల్లకొండ విజయ్, మోర అనిల్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# హనుమకొండలో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం

- ముఖ్య అతిథిగా పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:

హనుమకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పరేడ్‌ను పర్యవేక్షించి, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంపై తమ సందేశాన్ని ప్రజలకు వినిపించారు.
వేడుకల్లో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే, మేయర్ గుండు సుధారాణి తదితరులు పాల్గొన్నారు. వివిధ పోలీస్ విభాగాల పరేడ్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు వేడుకలకు మరింత వైభవం చేకూర్చాయి. జిల్లా అభివృద్ధికి సంబంధించి వివిధ శాఖల శకటాలు, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రతిబింబిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వాటిని పరిశీలించిన మంత్రి కొండా సురేఖ, బాధ్యత వహించిన అధికారులకు అభినందనలు తెలిపారు.
వేడుకల సందర్భంగా పోలీస్ అధికారులకు సేవా పతకాలను మంత్రి చేతుల మీదుగా ప్రదానం చేశారు. రాష్ట్ర ఉద్యమంలో ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరుల కుటుంబాలను సన్మానించారు. కార్యక్రమానికి ముందు హనుమకొండ అదాలత్ జంక్షన్ వద్ద ఉన్న అమరవీరుల స్మారక స్థూపం వద్ద మంత్రి, ప్రజాప్రతినిధులు, అధికారులు పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌కు చేరుకొని వేడుకల్లో పాల్గొన్నారు.





# తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

- పాలకుర్తి మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు

పాలకుర్తి,తెలంగాణ ముచ్చట్లు:




తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని జనగామ జిల్లా పాలకుర్తి మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం, మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగాయి.
ఈ సందర్భంగా జాతీయ జెండాతో పాటు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేసి, పాలకుర్తి మండల ప్రజలకు అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకలో నాయకులు రాష్ట్ర అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీలోని పాత్రను ప్రస్తావిస్తూ, రాష్ట్ర ఆత్మగౌరవానికి తెలంగాణ సాధన ఎంత ముఖ్యమైందో గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మాజీ జడ్పీటీసీ సభ్యుడు పుస్కూరి శ్రీనివాస్ రావు, ఎఫ్ఏసీఎస్ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, పట్టణ అధ్యక్షుడు కడుదుల కరుణాకర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నేతలు కారుపోతుల వేణు, బానోత్ మహేందర్ నాయక్, బెల్లి యుగేందర్, కోలా నారాయణ గౌడ్, యాకుబ్ నాయక్, బానోత్ వెంకట్ నాయక్, జిట్టబోయిన కొమురెల్లి, జీడీ మనోహర్, మామిండ్ల శోభన్ బాబు, గాదెపాక శ్రీనివాస్, ఎం.డి. యాకుబ్, కమ్మగాని వెంకటేశ్వర్లు, కాసోజు రాము, ఉప్పల సాయి, ఎం.డి. రాజ్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.





# కాళ్ళు మొక్కిన కనికరించని ఎమ్మెల్యే..?

- ఇల్లు కోసం కన్నీళ్లు... ఎమ్మెల్యే కాళ్లపై పడ్డా మహిళా
- అసలైన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు రావట్లేదని ఆందోళన
- సభ వేదిక పైనే తప్పుడు జాబితా అంటూ ఎమ్మెల్యేతో సొంత పార్టీ నాయకుని వాగ్వాదం

స్టేషన్ ఘనపూర్,తెలంగాణ ముచ్చట్లు:

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా స్టేషన్ ఘనపూర్‌లోని ప్రభుత్వ కార్యక్రమంలో హృదయాన్ని కలచివేసే దృశ్యం చోటుచేసుకుంది. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ ఓ మహిళ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాళ్ల మీద పడిన ఘటన ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.
అర్హతలున్నా తమకు ఇల్లు మంజూరు కాకపోవడం వల్ల మహిళ ఆవేదనతో సభాస్థలికి వచ్చి కన్నీటితో ఎమ్మెల్యే కాళ్లపై వడిలింది. కానీ ఆమె వెనుకగానే అక్కడి సిబ్బంది హుటాహుటిన ఆమెను వేదిక నుంచి లాగేసివేయడం గమనార్హం. ఇది ఎక్కడివారికో కాదు, ఓ ప్రజాప్రతినిధిని చూసి ఆశతో వచ్చిన పేదవారి ఆవేదనకు నిదర్శనం.

**అర్హతలున్నా – ఇల్లు రాక ఆవేదన**

తాను అర్హురాలేనని చెప్పినా ఇల్లు మంజూరు కాలేదని ఆ మహిళ ఆవేదన వ్యక్తం చేయగా, అక్కడే ఉన్న ఇతర లబ్ధిదారులలో కొందరు కూడా "మాకూ ఇల్లు ఇవ్వాలి... మాకు న్యాయం కావాలి" అంటూ నిరసనకు దిగారు. పోలీసు బలగాలు, అధికారులు వారిని ఆపేందుకు బిజీ అయ్యారు.

**మాకు న్యాయం చేయండి అంటూ ఫ్లెక్సీతో నిరసన**

అంతే కాదు - మరోవైపు పలు ఫ్లెక్సీలతో "మాకు న్యాయం చేయండి" అంటూ మరికొందరు సభ ప్రాంగణానికి హాజరయ్యారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో పారదర్శకత లేదంటూ గళమెత్తారు. "ఇళ్లు లేని పేదవారిని వదిలేసి... ఇళ్లు ఉన్నవారికే మంజూరు చేయడమా? డబ్బులు ఇచ్చిన వారికే మంజూరు చేయడమా?" అంటూ పలువురు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

**వేదికపైనే విభేదాలు**

వేదికపైనే స్థానిక సొంత పార్టీకి చెందిన నాయకుడే 'జాబితాలో అన్యాయం జరిగింది... అసలైన అర్హులు బయట పడ్డారు' అంటూ ఎమ్మెల్యే కడియంతో వాగ్వాదానికి దిగడం గమనార్హం. ఈ ఘటనా నేపథ్యంలో, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో అనేక మంది అసంతృప్తి చెబుతుండటంతో ప్రభుత్వ నిబద్ధతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.
ప్రభుత్వ నమ్మకం దెబ్బతింటుందా?
ప్రజల విన్నపాలపై స్పందించాల్సిన ప్రభుత్వ వ్యవస్థ నిర్లక్ష్యం ప్రదర్శిస్తే, పథకాల పట్ల ప్రజల నమ్మకం ఎలా పెరుగుతుంది? ఇల్లు కోసం కన్నీళ్లు పెట్టిన మహిళను వేదిక నుంచి లాగేసిన దృశ్యం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపే అవకాశముంది.

# అట్టహాసంగా మెగా హెల్పింగ్ ఫౌండేషన్ 8వ అవార్డుల వేడుక



- కళాకారుల ఆశాజ్యోతి శిరీష రెడ్డి
- తన కృషినే ఆధారంగా కళారంగానికి అండగా నిలుస్తున్న శిరీష రెడ్డి
- మెగా హెల్పింగ్ ఫౌండేషన్‌తో ఎనిమిదో అద్భుతం!
- -కళాకారులను వెలికితీసేందుకు గళమెత్తిన శిరీష రెడ్డి
- సింగిల్ లేడీగా విజయవంతంగా 8వ మెగా ఈవెంట్
- ఆత్మవిశ్వాసమే ఆయుధంగా కళాసేవలో ముందున్న శిరీష రెడ్డి
- మెగా హెల్పింగ్ ఫౌండేషన్ రన్ చేస్తూ రోల్ మోడల్‌గా నిలుస్తున్న శిరీష రెడ్డి
- -తెలంగాణ సాంస్కృతిక రంగానికి సమర్పణగా కళాకారులకు ఘన సన్మానం

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సినీనటి పి. శిరీష రెడ్డి సారథ్యంలో 8వ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం సోమవారం చిక్కడపల్లి త్యాగరాయ గాన సభ వేదికగా ఘనంగా జరిగింది. సాంస్కృతిక ప్రాధాన్యంతో కళా, సేవా, బోధన రంగాలలో విశిష్టంగా రాణించిన పలువురికి ఈ వేడుకలో అవార్డులు అందజేశారు.
ఈ సందర్భంగా నాలుగు విభాగాల్లో అవార్డులను ప్రదానం చేశారు.
1.గురు శిరోమణి అవార్డు - శిక్షణారంగంలో విశిష్ట సేవలకుగాను
2.నాట్య మయూరి అవార్డు - నాట్యరంగంలో ప్రతిభ చూపినవారికి
3.సేవ ప్రతిభ అవార్డు - సామాజిక సేవలకుగాను
4.కళా రత్న అవార్డు - కళారంగంలోని కృషికి గుర్తింపుగా
ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ప్రముఖ నటుడు '30 ఇయర్స్ ఇండస్ట్రీ' పృథ్వీరాజ్, గౌరవ అతిథులుగా హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీ శ్రీరామదాసు తేజవత్, దర్శకుడు రుద్ర శ్రీనివాస్, హెల్త్ & ఫిట్‌నెస్ మోటివేటర్ అను ప్రసాద్, సినీ నటులు నైనిసా, హేమంత్, సుమిత్ రాయ్ తదితరులు హాజరయ్యారు.
ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ "ఇలాంటి కార్యక్రమాలు కళాకారులకు గౌరవం ఇచ్చేంతో పాటు, వారి ప్రతిభను ప్రోత్సహించే అవకాశాన్ని కలిగిస్తాయి. శిరీష రెడ్డి స్వతంత్రంగా, ఎలాంటి సహాయం లేకుండా ఇలా ఎనిమిది వేడుకలు నిర్వహించడం ఎంతో గొప్ప విషయం. ఆమె నిబద్ధత, కృషి అభినందనీయం. ఆమె ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తూ మరెందరికైనా ప్రేరణగా నిలుస్తారు," అని ప్రశంసలు కురిపించారు.
అనంతరం శిరీష రెడ్డి మాట్లాడుతూ "కళకు సేవ చేయాలన్నదే నా ఆశయం. కళాకారులకు అవసరమైన గౌరవం, గుర్తింపు కల్పించాలన్న లక్ష్యంతోనే మెగా హెల్పింగ్ ఫౌండేషన్‌ను స్థాపించాను. ఇప్పటి వరకు 8 ప్రోగ్రామ్‌లు నిర్వహించాను. ఎలాంటి సపోర్ట్ లేకుండా నేను నమ్మిన మార్గంలో ముందుకెళ్లాను. నాకు ఇంకా బలంగా నిలిచే వారికి ధన్యవాదాలు. ప్రతిభ ఉన్నవారిని వెలికి తీసేందుకు నా ప్రయాణం కొనసాగుతుంది," అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన ప్రజలు, యువ కళాకారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విజేతలు అవార్డులు అందుకొని ఆనందం వ్యక్తం చేశారు. వేదికపై నృత్యాలు, సంగీత ప్రదర్శనలు సందడి చేకూర్చాయి.



## కళాకారుల ఆశా జ్యోతి "శిరీషా రెడ్డి"



స్వీయ కృషి, పట్టుదల, కళల పట్ల ఉన్న అంకితభావంతో తన ప్రయాణాన్ని కొనసాగిస్తూ, మెగా హెల్పింగ్ ఫౌండేషన్ పేరుతో ఇప్పటికే ఎనిమిది మెగా ఈవెంట్లు విజయవంతంగా నిర్వహించి శిరీష రెడ్డి తనదైన ముద్ర వేసుకున్నారు. నేటి సమాజంలో స్వయంగా నిలబడటం సవాలుగా మారిన వేళ, ఎటువంటి ఆర్థిక, రాజకీయ ఆధారాలు లేకుండానే ఒక సాధారణ మహిళగా కళాకారులను ప్రోత్సహించాలనే సంకల్పంతో శిరీష రెడ్డి తీసుకున్న బాట వందలమంది కళాకారులకు ఆశాజ్యోతి గా మారింది. ప్లాన్ చేసి, ఆచరణలోకి తీసుకురావడం మాత్రమే కాదు... కార్యక్రమాల స్థాయిలోనూ, శ్రద్ధలోనూ ఆమె చూపిన నిబద్ధత అభినందనీయమైనది.
తాజాగా త్యాగరాయ గాన సభ వేదికగా నిర్వహించిన ఎనిమిదవ ఈవెంట్‌లో 'గురు శిరోమణి', 'నాట్య మయూరి', 'సేవ ప్రతిభ', 'కళారత్న' వంటి అవార్డులను అందజేసి, సమాజంలోని ప్రతిభావంతుల కృషికి గుర్తింపు కల్పించే ప్రయత్నం చేశారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన సినీ, పోలీస్, సామాజిక రంగాలకు చెందిన ప్రముఖులు ఆమె కార్యాచరణను ప్రశంసించడం గమనార్హం. కళలకు విలువనిచ్చే సమాజాన్ని నిర్మించాలన్న దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్న శిరీష రెడ్డి, నిజంగా నేటి యువతకు ఆదర్శంగా నిలవదగిన వ్యక్తిత్వం. ఆమె తత్వం ఒక్కటే – "సపోర్ట్ లేకుండానే ముందడుగు వేసినా, టాలెంట్ ఉన్నవాళ్లు వెలుగులోకి రావాలి" అనే సందేశం ప్రతీ కార్యక్రమం వెనక కూడా స్పష్టంగా కనిపిస్తోంది.



# ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి

- జనగామలో పేదల ఇంటి కలను సాకారం చేసిన ప్రభుత్వం

జనగామ, తెలంగాణ ముచ్చట్లు:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనగామ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ జరిగింది. కేంద్రంలో పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ పాషా షైక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.
ఇళ్లులేని నిరుపేదలకు స్థిరాస్థి కల్పించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు తీసుకువచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా, జనగామ నియోజకవర్గంలో అనేకమందికి పట్టాలు అందించామని అధికారులు తెలిపారు. సోనియా గాంధీ పుట్టినరోజు, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా సభలో మాట్లాడిన చామల కిరణ్ కుమార్ రెడ్డి, "రాజకీయ ఒత్తిడులు ఎంతగా ఉన్నా, ప్రజల ఆవశ్యకతలే ముఖ్యమైనవి. పేద ప్రజలకు పథకాలు నిజాయితీగా అందించడమే లక్ష్యం. ఎన్ని కుట్రలు చేసినా ప్రజల మద్దతుతో ప్రజాపాలన నడుస్తుంది," అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్, డీసీపీ రాజా మహేంద్ర నాయక్, రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ సభ్యుడు చిలువేరు అభి గౌడ్, ఆర్‌డీవో, ఎంఆర్ఓ, ఏసీపీ, సీఐ దామోదర్ రెడ్డి, హౌసింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in